# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 08 సంచిక :303 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 07-02-2024 | పేజీలు:4 వెల: 2.00


## ట్యాక్సీ సర్వీస్‌లకు ఫిక్స్‌డ్ ఛార్జీలను అమలు

కర్ణాటక,ట్యాక్సీ సర్వీస్ ధరలపై కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇష్టమొచ్చినట్లు ఛార్జీలు వసూలు చేయకుండా ధరలకు సర్కార్ కళ్లెం వేసింది. ఓలా, ఉబర్ వంటి సంస్థలతోపాటు ఇతర ట్యాక్సీ సర్వీస్‌లకుఫిక్స్‌డ్ ఛార్జీలను అమలు చేస్తున్నట్లు సిద్ధరామయ్య ప్రభుత్వంప్రకటించింది. ఇందుకోసం 'ఫిక్స్‌డ్ ఫేర్ రూల్' పేరుతో కొత్త నిబంధనలను తీసుకొచ్చింది. ఆయా క్యాబ్ సంస్థలు వినియోగదారుల నుంచి ఇష్టానుసారంగా ధరలను వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కర్ణాటక రవాణా మంత్రిత్వశాఖ తెలిపింది. తక్షణం ఈ ధరలు అమల్లోకి వస్తాయని వెల్లడించింది. తాజా నిబంధనల ప్రకారం వాహనం ఖరీదు ఆధారంగా క్యాబ్ సర్వీస్‌లను మూడు భాగాలుగా విభజించింది. ఇక యాప్ ఆధారిత ట్యాక్సీ సర్వీస్‌ను అందించే సంస్థలు ఐదు శాతం జీఎస్టీతోపాటు, టోల్ ఛార్జీలు వసూలు చేసేందుకు అనుమతించింది. అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల మధ్య క్యాబ్ సర్వీస్‌లను అందించే సంస్థలు సాధారణ ధరలకు అదనంగా పది శాతం వసూలు చేసుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది.

## బిఆర్ఎస్‌కు మరో బిగ్ షాక్..కాంగ్రెస్‌లో చేరిన పెద్దపల్లి ఎంపి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి6:పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. వరుసగా నేతలు బాఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ ముఖ్య నేతల సమక్షంలో వెంకటేష్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అంతకుముందు ఢిల్లీలో రేవంత్ రెడ్డితో కలిసి కారులో కేసీ వేణుగోపాల్ నివాసానికి వెళ్లారు. అక్కడ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ నేతలు మల్లు రవి, హస్తం పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు. అందరి సమక్షంలో ఎంపీ వెంకటేష్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు వేణుగోపాల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరికొంతమంది వెంకటేష్ అనుచరులు కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఈ తరుణంలో వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం వెంకటేష్ పెద్దపల్లి ఎంపీగా ఉన్నారు. ఆయనతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ నేత మన్నె జీవన్ రెడ్డితోపాటు పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత.. పార్లమెంట్ ఎన్నికలపై బీఆర్ఎస్ దృష్టి పెట్టింది. మెజార్టీ లోక్‌సభ స్థానాలు గెలుచుకోవాలన్న టాగంట్‌తో.. బలమైన అభ్యర్థులను బరిలో దింపాలని కేసీఆర్ భావిస్తున్నారు. ఇందులో భాగంగా పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్‌ను మారుస్తారన్న చర్చ పార్టీలో మొదలైంది. వచ్చే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పోటీలో నిలవబోతున్నారన్నది బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ స్థానం పరిధిలోని ఏడు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. పెద్దపల్లి ఎంపీగా విజయం సాధించిన తర్వాత పార్టీ నాయకత్వానికి వెంకటేష్‌కు కొంత గ్యాప్ ఏర్పడినట్టుగా సమాచారం. ఈ తరుణంలో వచ్చే ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ స్థానంలో మరొకరిని బరిలోకి దింపే ఆలోచన అధిష్టానం చేస్తున్న తరుణంలో వెంకటేష్ కాంగ్రెస్‌లో చేరారు.

## పరారీలో మాజీ ఎమ్మెల్యే షకీల్ ..లుక్ అవుట్ నోటీస్ జారీ

హైదరాబాద్,పంజాగుట్ట ప్రమాదం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో బోధన్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు పోలీసులు లుక్ అవుట్ నోటీసులు పంపించారు. ఈ కేసు విషయమై తాజాగా డీసీపీ విజయ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. బోధన్ మాజీ ఎ?మ్మెల్యే షకీల్‌కు లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి.పంజాగుట్ట ప్రమాదం కేసులో తన కుమారుడిని తప్పించడానికి షకీల్ సహకరించాడు. రాహిల్‌తో పాటుగా షకీల్ కూడా దుబాయ్‌కి పారిపోయాడు. ఇప్పటికే ఈ కేసులో పంజాగుట్ట ఇన్స్‌పెక్టర్‌తోపాటుగా బోధన్ సీఐని కూడా అరెస్ట్ చేశాం. నిందితుడికి పోలీసులు సహకరించినట్టు ఆధారాలు ఉన్నాయి. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే మొత్తం 16 మందిపై కేసులు నమోదు చేశాం. ఈ కేసులో మరో ఏడుగురు పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి' అని వెల్లడించారు.

ప్రజాభవన్ వద్ద హల్‌చల్..

ఇదిలా ఉండగా.. డిసెంబర్ 23న హైదరాబాద్‌లోని ప్రజాభవన్ ముందు ఉన్న బారికేడ్లను.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సాహెల్.. కారుతో ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో పలువురు గాయపడగా.. పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే.. పోలీస్ స్టేషన్ నుంచి ప్రధాన నిందితుడైన సాహెల్‌ను తప్పించి.. అతని డ్రైవర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే.. సాహెల్‌ను తప్పించటంలో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లోని సిబ్బంది సహకరించినట్టు ఆరోపణలు రావటంతో.. ఉన్నతాధికారులు ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. అప్పటికే.. సాహెల్ దుబాయ్ పారిపోగా.. అతనిపై పోలీసులు లుక్ అవుట్




నోటీసులు జారీ చేశారు.

సీఐ దుర్గారావు అరెస్ట్

మరోవైపు.. ఆ ప్రమాదం జరిగిన సమయంలో సీఐ దుర్గారావు డ్యూటీలో ఉన్నట్టు.. అతనే నిందితున్ని తప్పించటంతో కీలకంగా వ్యవహరించినట్టు దర్యాప్తులో తేలటంతో.. హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ సస్పెండ్ చేశారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న దుర్గారావును వెతుకుతున్న క్రమంలో.. అనంతపురం గుంతకల్ రైల్వే స్టేషన్‌లో పట్టుబడ్డాడు. సోమవారం అదుపులోకి తీసుకున్న పోలీసులు దుర్గారావును హైదరాబాద్ తీసుకొచ్చారు. వెస్ట్ జోన్ డీసీపీ కార్యాలయంలో దుర్గారావును పోలీసులు విచారిస్తున్నారు.

## తెలంగాణ హక్కుల కోసం ఎంత వరకైనా పోరాడతాం..



హైదరాబాద్,భారత రాష్ట్ర సమితికి పోరాటం కొత్త కాదని ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. కృష్ణా జలాల పరిరక్షణకు బీఆర్ఎస్ అధినేత నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రతినిధులతో సమీక్ష జరిగింది. కృష్ణా జలాల అంశంపై పోరాటంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా ప్రాజెక్టులన్నీ కేఆర్ఎంబీకి అప్పగించగా.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు సంకల్పించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణ విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధిని చేపట్టేందుకు ఉద్యమ కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ సందర్భంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడేందుకు ఈనెల 13న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమీక్షించారు. కృష్ణా నదీజలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతవరకైనా పోరాడతామని స్పష్టం చేశారు.నాడు ఉద్యమం నడిపించి తెలంగాణను సాధించి తెలంగాణ హక్కులను కాపాడుకున్న స్ఫూర్తితోనే నేడు మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలదన్నారు. తెలంగాణ ఉద్యమకారులదేనని కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కృష్ణా బేసిన్ అనాలోచిత వైఖరి దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టులా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేఆర్ఎంబీకి సాగర్ శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను అప్పజెప్పి కేంద్రం చేతికి మన జుట్టు అందించిందని.. కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ వ్యవసాయ రైతు వ్యతిరేఖ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమాదకర ధోరణిని ఎండగడతామని బీఆర్ఎస్ అధినేత ప్రకటించారు.

## వారసత్వ ఉద్యోగాల్లో నిబంధనలు వద్దు

ఆదిలాబాద్,ఫిబ్రవరి6: సింగరేణి వారసత్వ ఉద్యోగాల్లో సర్వీస్‌తో నిమిత్తం లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. వివిధ విభాగాల్లో విధులు నిర్వహించి అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న సంవత్సరం కాలం ఉన్న కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా వారసత్వ ఉద్యోగాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే దశలవారీ ఆందోళనలు చేపడతామన్నారు. ప్రభుత్వం ఉద్యోగ ప్రకటన చేసే వరకు పోరాటాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఒక్క రోజు సర్వీసు ఉన్న కార్మికుల వారసులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుదీర్ఘ కాలంగా సింగరేణిలో విధులు నిర్వహిస్తూ సంస్థకు రూ.కోట్ల లాభాలను ఆర్జించేందుకు భాగస్వాములైన తమకు వారసత్వ ఉద్యోగాల్లో అవకాశం లేదని పేర్కొనడం అన్యాయమన్నారు. భూగర్భ గనుల్లోపనిచేస్తూ ఇంతకాలం సంస్థకు వీరు ప్రాణం పోశారని అన్నారు.

## కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి



వరంగల్ : రాష్ట్రంలో కులగణన(కులగణన) చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు(స్థానిక సంస్థల ఎన్నికలు) నిర్వహించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత (ఎమ్మెల్సీ కవిత) డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన మేరకు 6 నెలల్లో కులగణన చేపట్టేందుకు తక్షణమే ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టం చేశారు.ఆగమాగం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటే ఊరుకోబోమని. మంగళవారం వరంగల్(వరంగల్)లో బీసీ హక్కుల సాధన కోసం భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. బీహార్‌లో కులగణన చేసినా కోర్టుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ కులగణన ఇచ్చిన హామీ ఇచ్చి చేయలేదని గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలన్నారు. అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచినా ముందడుగు వేయలేదని. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కొత్తగా దాదాపు 24 వేల మంది బీసీలు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, జెడ్పీటీసీలు అవుతారని కాంగ్రెస్ పార్టీ సూచించిన గుర్తు చేశారు.

పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలి

పరిపాలనలో బీసీ భాగస్వామ్యం ఉండాలంటే తక్షణమే జనగణన ప్రక్రియను ప్రారంభించాలని పున రుద్ఘాటించారు. ఈ 2024-25 బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.20 వేల కోట్లు కేటాయించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్‌కి చట్టబద్ధత కల్పించాలని, ఎంబీసీల కోసం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయడం జరిగింది.అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశారు, ఏప్రిల్ 11 లోపు ప్రభుత్వం సానుకూలంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రానికి రిజర్వేషన్లు ఇవ్వడం లేదని తప్పుబట్టారు. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. 2018 నుంచి ఇప్పటి వరకు 4365 మంది సివిల్స్ కు ఎంపికైతే అందులో కేవలం 1195 మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉన్నారని పేర్కొన్నారు.ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉన్నా కేవలం 15.5 శాతం మందిని మాత్రమే ఎంపిక చేశారు. ఎస్సీలు 5 శాతం, ఎస్టీలు కేవలం 3 శాతం మాత్రమే ఎంపికయ్యారని వివరించారు. ఇస్తున్న రిజర్వేషన్లపై ఎవరూ మాట్లాడడం లేదు, కాబట్టి బీసీ మేధావులు ఈ అంశంపై గళమెత్తాలని. హక్కుల కోసం పోరాటం చేయాలంటే..తెలంగాణ ఉద్యమం తరహాలో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

ఉద్యమాల ఖిల్లా.. వరంగల్ జిల్లా

ఉద్యమాలకు పెట్టింది పేరైన వరంగల్ తెలంగాణ ఉద్యమంలో ముందువరసలో ఉందని గుర్తు చేశారు. భారత జాగృతిగా రూపాంతరం చెందిన తెలంగాణ జాగృతి అనేక సామాజిక పోరాటాలు చేసిందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి బతుకమ్మకు రాష్ట్ర హోదా, నిరాహార దీక్ష చేసి అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం సాధించామని, నైపుణ్యాభివృద్ధి శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసి దాదాపు 20 వేల మంది యువతకు ఉద్యమ కల్పనకు దారి చూపారు.దేశంలో మహిళా బిల్లుపై చర్చకు ప్రేరేపించామని వివరించారు. రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, బీఆర్ఎస్ నాయకులు వీ ప్రకాశ్, సుందర్ రాజు, యునైటెడ్ పూలే ఫ్రంట్ కన్వీనర్ గట్టు రామచందర్ యాదవ్, భారత జాగృతి రాష్ట్ర నాయకుడు దాస్యం విజయ్ భాస్కర్, ఉన్నారు.

## బి ఆర్ ఎస్ గా మారడంతోనే ఆ పార్టీ ఖేల్ ఖతం




రంగారెడ్డి :రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్ పేటలో బీజేపీ గావ్? చలో(పల్లెకు పోదాం) అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్? రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ముందుగా సరదాగా స్థానిక ప్రజలతో కలిసి నడుస్తూ, మహిళలు, గ్రామస్తులు, అరుగు బయట కూర్చున్న వారితో మాట్లాడారు. బియ్యం వస్తున్నాయా..? బియ్యం ఎవరిస్తున్నారు? అని కిషన్? రెడ్డి ప్రశ్నించారు. ప్రధాన మంత్రి మోడీ ఇస్తున్నారని మహిళలు తెలిపారు. ఒక్కొకరికి ఎన్ని కిలోలు వస్తున్నాయని ప్రశ్నించారు ఆరు కిలోలు వస్తున్నాయని సంతోషంగా తెలిపారు. మోడీ పంట పెట్టుబడి పైసలు వస్తున్నాయా అని ఆరా తీసారు. వస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. మోడీ పైసలు రాకపోతే స్థానిక బీజేపీ నాయకులను కలిసి తహసీల్దార్ దగ్గరికి వెళ్తే మోదీ పైసలు వస్తాయని సూచించారు.అనంతరం బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ వ్యాప్తంగా 24గంటల పాటు గ్రామాల్లో ఉండాలని పార్టీ జాతీయ నాయకత్వం నిర్ణయం తీసుకుందన్నారు. జాతీయ అధ్యక్షుడు జేపీ.నడ్డా సహా అందరూ గ్రామాలను సందర్శిస్తున్నారని తెలిపారు. రైతులు, మహిళలు, రైతు కూలీలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులతో సమావేశం అవుతున్నామన్నారు. గ్రామంలోని రాజకీయ పరిస్థితులు, పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం చేయడం కార్యక్రమం లక్ష్యమన్నారు. తెలంగాణలోని అన్ని గ్రామాల్లో పల్లెకు పోదాం.. అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పేద ప్రజల అభివృద్ధి, మహిళా సాధికారత, శాంతి భద్రతల కోసం దేశంలోని ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జాతీయ రహదారులతో దేశ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం అనుసంధానం చేసిందన్నారు. తొమ్మిదిన్నర ఏళ్లలో నిత్యావసర ధరలను తగ్గించగలిగామన్నారు. నిత్యావసర ధరలపైన ప్రతిపక్షాలు ప్రశ్నించింది లేదని తెలిపారు.తెలంగాణ పేరు తొలగించిన రోజే కేసీఆర్ పార్టీ ఖతమైందన్నారు. భాజపాకు కనుచూపు మేరల్లో కూడా కాంగ్రెస్ పార్టీ లేదన్నారు. పోలింగ్ బూత్ లో వంద ఓట్లు పోలైతే. . 51 ఓట్లు భాజపాకు రావాలన్నారు. 70 శాతం ఓట్లు తెచ్చిన బూత్ నాయకులను సన్మానిస్తా అన్నారు. ముస్లిం మహిళల ఓట్లను కూడగట్టుకొని మెజార్టీ తెచ్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తే మహిళలను వంట ఇంటి కుందెల్లుగా, పిల్లలను కనే యంత్రాలుగా తయారు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ , అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకట్ రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చ సభ్యులు పాపయ్య గౌడ్, చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, సీనియర్ నాయకులు జంగయ్య యాదవ్, మహేశ్వరం మండల అధ్యక్షుడు మాధవ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి యాదయ్య,జిల్లా మహిళా మోర్చ అనిత, అమీర్ పేట గ్రామ సర్పంచి శ్రీశైలం గౌడ్, జిల్లా నాయకులు, మండల నాయకులు, శక్తి కేంద్రం ఇన్చార్జ్లు, బూత్ అధ్యక్షులు మరియు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

### డుమ్మా టీచర్లపై కఠిన చర్యలు: డిఇవో

జనగామ, పాఠశాలకు సక్రమంగా రాని టీచర్లపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి హెచ్చరించారు. కొందరు విద్యారంగాన్ని భ్రష్టు పట్టించేలా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆశయాన్ని అమలు చేయని వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన చదువు చెప్పి వారి భవిష్యత్తు బంగారుబాట వేయాలని ఆయన సూచించారు.

## కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సహా నలుగురికి జరిమానా విధించిన హైకోర్టు..!

బెంగళూరు:కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కేబినెట్ మంత్రులు ఎంబీ పాటిల్, రామలింగారెడ్డితో పాటు కాంగ్రెస్ నేత రణదీప్ సూర్జేవాలకు ఆ రాష్ట్ర హైకోర్టు రూ.10 వేల జరిమానా విధించింది. నలుగురిని ప్రజాప్రతినిధుల కోర్టులో హాజరుపరచాలని సూచించింది. మార్చి 6న సీఎం సిద్ధ రామయ్య, 7న రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి, 11న కాంగ్రెస్ కర్ణాటక ఇన్‌చార్జి రణదీప్ సూర్జేవాలా, 16న పరిశ్రమలశాఖ మంత్రి ఎంబీ పాటిల్ కోర్టులో హాజరుకావాలని చెప్పారు. కాంట్రాక్టర్ సంతోష్ పాటిల్ ఆత్మహత్య కేసులో అప్పటి మంత్రి కేఎస్ ఈశ్వరప్పను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ 202 ఏప్రిల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రస్తుత సీఎం సహా కాంగ్రెస్ నేతలు ఉన్నారు.కాంట్రాక్టర్ సంతోష్ పాటిల్ బెలగావి వాసి కాగా.. ఆయన ఉడిపిలోని హొటల్‌లో ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే, తాను చేసిన పనులకు ఈశ్వరప్ప కమీషన్ డిమాండ్ చేసింది. అయితే, ఈశ్వరప్ప ఆరోపణలను తోసిపుచ్చడంతో పాటు ఆయనపై పరువు నష్టం కేసు నమోదు చేశారు. కాంట్రాక్టర్ ఆత్మహత్య




కేసులో మంత్రి రాజీనామా చేశారు అప్పటి కాంగ్రెస్ నేతలు నిరసన. అప్పటి సీఎం బసవరాజ్ బొమ్మ నివాసం వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా డీకే శివకుమార్‌తో సహా కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

## సంపాదకీయం

బుధవారం 07-02-2024

# జార్ఖండ్ లో రాజకీయ వేట

మన దేశంలోని రెండు రాష్ట్రాల్లో ఇటీవల నాటకీయ పరిణామాలు సంభవించాయి. బీహార్‌లో కూటమి తారుమారైంది. కానీ, సీఎం మారలేదు. ఝూర?ండ్‌లో సీఎంలు మారిపోయారు. కానీ, పాతకూటమే కొనసాగుతున్నది. ఈడీ అరెస్టు చేయడంతో ఝూర?ండ్ సీఎం పదవికి హేమంత్ సోరేన్ రాజీనామా చేయడంతో ఆయన వారసునిగా చంపయీ సోరేన్ ఎన్నికయ్యారు. ఆయనను ప్రభుత్వం ఏర్పాటు చేయమని పిలవడానికి గవర్నర్ రాధాకృష్ణన్ 18 గంటల సమయం తీసుకోవడం వివాదాస్పదమైంది.ఎట్టకేలకు గవర్నర్ పిలుపు రావడంతో అసెంబ్లీలో చంపయీ సోరేన్ తన మెజారిటీ నిరూపించుకోవడంతో కథ సుఖాంతమైంది. అదే బీహార్‌లో సీఎం నితీశ్ రాజీనామా చేసిన మూడు గంటల్లోనే గవర్నర్ పిలుపు దక్కింది. ఆయన ప్రమాణం చేసి మళ్లీ పదవిని చేపట్టారు.'వడ్డించేవాడు మనవాడైతే ఎక్కడ కూర్చున్నా పరవాలేదు' అనే సామెత ఇక్కడ గుర్తుకురాక మానదు. ఈ తేడా వెనుకనున్న రాజకీయాన్ని అర్థం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఎమ్మెల్యేల బేరసారాలకు ఈ కాలహరణం వెసులుబాటు కల్పిస్తుందనేది తెలిసిందే. 2న పదవీ ప్రమాణం స్వీకరించిన చంపయీ బలపరీక్షకు గవర్నర్ పదిరోజుల గడువు ఇచ్చారు. అంతవరకు తన ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు ఝూర?ండ్ పాలక కూటమి క్యాంపు రాజకీయాలు మొదలుపెట్టింది. అటు బీహార్, ఇటు ఝూర?ండ్ ఎమ్మెల్యేలకు హైదరాబాద్ రిసార్ట్సులే క్యాంపులు కావడం గమనార్హం.హేమంత్ సోరేన్ జైలుకు వెళ్లడంతో జేఎంఎం పరిస్థితి డోలాయమానంలో పడింది. కొత్త సీఎం చంపయీ సోరేన్ తన సంఖ్యాబలాన్ని కాపాడుకోవడం అంత సులభమేమీ కాదు. ప్రస్తుతం కొనసాగుతున్న క్యాంపు రాజకీయాలు అందుకు అద్దం పడుతున్నాయి. విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడున్నంత అభద్రతతో బహుశా ఎప్పుడూ లేవేమో. నిజానికి విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచే సంప్రదాయం కాంగ్రెస్ హయాంలోనే మొగ్గతొడిగింది. కేరళలోని నంబూద్రిపాద్ ప్రభుత్వ బర్తరఫ్‌తో మొదలైన ఈ ఆనవాయితీ ఉమ్మడి ఏపీలో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించడం వరకు అప్రతిహతంగా కొనసాగింది. కాంగ్రెస్ కన్నా రెండాకులు ఎక్కువే చదివిన బీజేపీ హయాంలో ఈ ధోరణి పరాకాష్ఠకు చేరింది. అవకాశాల కోసం ఎదురుచూడటం కాకుండా వాటిని తానే సృష్టించుకునే ప్రయత్నాలు చేస్తున్నది బీజేపీ. కేంద్ర దర్యాప్తు సంస్థలను మోదీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని విపక్షాలు పదేపదే విమర్శిస్తుండటం తెలిసిందే.'గెలిస్తే పరిపాలిస్తా.. ఓడిపోతే పక్కకు పోతా' అనేది ప్రజాస్వామ్యంలో ఏ పార్టీ అయినా గోడమీద రాసుకోవాల్సిన సూక్తి. ఈ షరతుకు ఒప్పుకొంటేనే ఓటు రాజకీయం అనేది సవ్యంగా సాగుతుంది. మనదేశంలోని రాజకీయ పార్టీలన్నీ కొంచెం అటూఇటూగా ఈ షరతుకు లోబడే ఆటలోకి దిగుతాయి. కానీ, ప్రస్తుతం కేంద్రంలో పరిపాలన సాగిస్తున్న బీజేపీ తీరువేరు. ఎక్కడైనా తానే గెలవాలనే మొండితనం ఆ పార్టీలో దండిగా ఉంది. బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు సామ, దాన, భేద, దండోపాయాల్ని ఆ పార్టీ ఉపయోగిస్తుందనేది బహిరంగ రహస్యమే. ఝూర?ండ్ పరిణామాలు చివరకు ఏ మలుపు తిరుగుతాయో తెలియడం లేదు.మొన్న కర్ణాటకలో, నిన్న మహారాష్ట్రలో పార్టీలను చీల్చి బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈశాన్యంలోనూ ఇదే ఎత్తుగడలను ఉపయోగించి అధికారాన్ని హస్తగతం చేసుకున్నది. ఝూర?ండ్‌లో ఆ తరహా అవకాశం కోసం బీజేపీ ఎదురు చూస్తున్నది. మొత్తం మీద ఒకటి మాత్రం నిజం. ఇటువంటి అధికార క్రీడ వల్ల ప్రజల తీర్పు పదేపదే వంచనకు గురవుతుంది. ప్రజాప్రభుత్వం అనేది అర్థంలేని మాట అవుతుంది. ఈ తరహా రాజకీయాల వల్ల అంతిమంగా సమాఖ్యవాదానికి ముప్పు ఏర్పడుతుంది.

# బయటకు వస్తున్న శ్రీనివాస గౌడ్ ఆరాచకాలు



మహబూబ్ నగర్, : రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవ ఉండదు. వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చున్నా ఇబ్బంది ఉండదు. ఇవే సామెతలను ఆ మంత్రి అని నిజం చేసి చూపించారు. భారత రాష్ట్ర సమితిలో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, ఒకసారి ఎక్సైజ్, క్రీడల మంత్రిగా పనిచేసిన ఆయన.. కొన్ని శాఖల్లో తనకు అనుకూలమైన వ్యక్తులను నియమించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. క్రీడా శాఖ మంత్రిగా పనిచేసినప్పుడు హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో తనకు అనుకూలమైన వ్యక్తిని నియమించుకుంటే.. ఆ వ్యక్తి అక్కడ శిక్షణ పొందుతున్న యువతులను ఇబ్బంది పెట్టేవాడు.. దానికి సంబంధించి అప్పట్లో పలు కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో ఆ అధికారిని సస్పెండ్ చేశారు. ఈ విషయంపై భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత స్పందించడంతో అప్పుడు మంత్రిగా పనిచేసిన శ్రీనివాస్ గౌడ్ ఆగ మేఘాల మీద స్పందించారు. అతనిపై వేటు వేశామని ట్విట్టర్ ద్వారా కవితకు బదులిచ్చారు. ఎమ్మెల్సీ కవిత స్పందించింది కాబట్టి అప్పటి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆ విషయంలో స్పందించారు. లేకుంటే విషయం వేరే తీరుగా ఉండేది.భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అధికారం కోల్పోయిన తర్వాత మంత్రి శ్రీనివాస్ గౌడ్ లీలలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా నారాయణగూడ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ లో ల్యాబ్ అటెండెంట్ గా పని చేస్తున్న సత్యనారాయణ గౌడ్ అనే ఉద్యోగి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వంలో ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కు దగ్గరి బంధువు. దీంతో ఆయన అండ చూసుకొని సత్యనారాయణ గౌడ్ 10 సంవత్సరాలుగా అసలు ఆఫీస్ కే వెళ్లలేదు. సంతకం పెట్టి వేతనం మాత్రం దర్జాగా తీసుకునేవాడు. మంత్రికి దగ్గర బంధువు కావడంతో మిగతా ఉద్యోగులెవరూ నోరు మెదిపేవారు కాదు. ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. గతంలో జరిగిన అవకతవకలపై చాలామంది నోరు విప్పుతున్నారు. ఇక సత్యనారాయణ గౌడ్ ఉదంతానికి సంబంధించి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మహేష్ కుమార్ రాష్ట్ర సర్కార్ కు ఫిర్యాదు చేశారు .ఇటీవల జెన్కోలో మహిళకు ఎటువంటి పరీక్ష రాయకున్నా ఏఈ ఉద్యోగం ఇవ్వటం చర్చనీయాంశం కావడం.. దానిపై ప్రభుత్వం స్పందించడంతో గత పాలకుల వ్యవహారం మరోసారి బయటపడింది. ఈ క్రమంలో ఇన్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ అటెండ్ గా పని చేస్తూ.. కార్యాలయానికి రాని సత్యనారాయణ గౌడ్ ఉదంతం కూడా బయటికి వచ్చింది. అతడి పై చర్యలు తీసుకోవాలని ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు లేఖ రాశారు. అప్పట్లో మంత్రి శ్రీనివాస్ గౌడ్ అండ చూసుకొని సత్యనారాయణ గౌడ్ నెలకు ఒకసారి వచ్చి సంతకం పెట్టి జీతం తీసుకునేవాడని లేఖలో పేర్కొన్నారు. దీనికి ఐపిఎం డైరెక్టర్ శివ లీల, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కుమార్ సహకరిం చేవారని.. వారిపై కూడా చర్యలు తీసుకోవాలని మహేష్ కుమార్ కోరారు. మహేష్ కుమార్ లేఖ రాసిన నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ఇనిస్యూట్ ఆఫ్ ప్రివెంత్ మెడిసిన్ విభాగంపై దృష్టి సారించినట్టు తెలుస్తోంది.. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖలో కీలకమైన అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం.. కిందిస్థాయి ఉద్యోగులపై కూడా దృష్టి సారించి పూర్తిగా ప్రక్షాళన చేయాలనే డిమాండ్లు వ్యక్తవుతున్నాయి

# కొలువుల భర్తీకి న్యాయ సవాళ్ళు




హైదరాబాద్,సుదీర్ఘ కాలం నిరుద్యోగుల నిరీక్షణకు తెరదించుతూ గత ప్రభుత్వం హడావుడిగా ఏకకాలంలో మొత్తం ఉద్యోగ నోటిఫికేషన్‌లను విడుదల చేసినప్పటికీ అనుకున్నంత స్థాయిలో ఉద్యోగ భర్తీ ప్రక్రియను చేపట్టడంలో మాత్రం వెనుకబడిపోయింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించిన పలు పరీక్షలు పేపర్ లీకేజీ కారణంగా రద్దయ్యాయి. పరీక్షా నిర్వహణపై పలు ప్రశ్నలు సంధిస్తూ కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో రెండోసారి నిర్వహించిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష సైతం రద్దయింది. ఇదిలా ఉండగా కోర్టులలో ఉన్న పలు కేసుల కారణంగా ఇప్పటికే నిర్వహించిన పరీక్షల ఫలితాలు కూడా వెలువడలేదు. పరీక్షలకు తేదీలను ప్రకటించలేదు. ఇటీవల రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసే దిశగా అడుగులు వేయడానికి సన్నద్ధమవుతోంది. అందులో భాగంగానే ఇప్పటికే ఉన్న నోటిఫికేషన్‌లకు అనుబంధంగా నోటిఫికేషన్‌లను విడుదల చేయడంతో కొన్ని పరీక్షల తేదీలను ప్రకటించడానికి, నిర్వహించిన పరీక్షల ఫలితాలను విడుదల చేయడానికి సిద్ధమవుతోంది.ఇప్పటికే విడుదలైన నోటిఫికేషన్లలో ఉన్న న్యాయపర లోపాలను సవాలు చేస్తూ అభ్యర్థులు కోర్టును ఆశ్రయించిన విషయం విధితమే. ఈ ఆటంకాలను అధిగమించకుండా ఉద్యోగ భర్తీ ప్రక్రియను మొదలు పెట్టినా ఎక్కడో ఒక ఆగిపోయే ప్రమాదం ఉందని, న్యాయపర చిక్కులకు పరిష్కారం చూపకుండా భర్తీ చేసే ప్రక్రియను కొనసాగించడం కత్తి మీద సాము లాంటిదని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రతిష్ఠాత్మకంగా జాబ్లెండర్‌ను అమలు చేయడానికి చూస్తున్న కొత్త ప్రభుత్వం విడుదల చేయనున్న కొత్త అనుబంధ నోటిఫికేషన్‌లలో, పాత నోటిఫికేషన్‌లలో న్యాయపర అవరోధాలు కలగకుండా సవరణలు చేసి విలువైన సమయాన్ని, డబ్బును వృథా కాకుండా చూడాలని ప్రభుత్వ ఆశావహ అభ్యర్థులు సైతం కోరుతున్నారు. న్యాయపర చిక్కులను తొలగించకుండా హడావుడిగా నోటిఫికేషన్‌లను విడుదల చేయడం వల్ల గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు పునరావృతమయ్యే అవకాశాలు ఉన్నాయని వారు వాపోతున్నారు.ఉద్యోగ నియామక ప్రక్రియలో భాగంగా మహిళా అభ్యర్థులను భర్తీ చేసేటప్పుడు వారికి హారిజంటల్ రిజర్వేషన్‌ను వర్తింపజేయాలని రాజేష్ కుమార్ దారియా కేసులో సుప్రీంకోర్టు విస్పష్టంగా తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును ఆధారంగా చేసుకుని సర్వీస్ సబార్డినేట్ రూల్స్ 22, 22ఎ లను సవరిస్తూ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేక రిజర్వేషన్లు అయిన, స్పోర్ట్ కోట, ఎక్స్‌సర్వీస్ మెన్ కోటాలకు రోస్టర్‌లో ఎలాంటి పాయింట్లు కేటాయించకుండా కొత్త రోస్టర్‌నుఒ 77 ద్వారా తీసుకురావడం జరిగింది. హారిజంటల్ అంశం మీద తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖలలో మహిళలను హారిజంటల్ విధానం ద్వారా భర్తీ చేశారు. కానీ అందుకు భిన్నంగా ఒకపక్క టిఎస్‌ఎస్‌సి రోస్టర్‌లో ఎలాంటి మార్పు లేకుండా మహిళలకు హారిజంటల్ రిజర్వేషన్‌ను వర్తింపజేయాలని చెబుతుండగా, మరోపక్క గురుకుల బోర్డు మాత్రం మహిళలను సమాంతరంగా కాకుండా నిలువుగా ఎంపిక చెబుతుండడం వివాదాంశంగా మారింది. హారిజంటల్ అంశం ఇప్పటికీ కోర్టులో ఉండటం వల్ల పరీక్షలకు ఫలితాలు వెలువడలేదు. ప్రభుత్వం చొరవ తీసుకొని తక్షణమే ఒక జిఒను తీసుకు రావడం వల్ల ఈ వివాదానికి తెరదించవచ్చు.2022 విడుదల చేసిన గ్రూప్1 నోటిఫికేషన్‌లో జిఒ 55 కు అనుగుణంగా రిజర్వేషన్ల వారిగా ప్రిలిమినరీ పరీక్ష నుండి మెయిన్స్‌కు 1: 50 చొప్పున ఎంపిక చేయడం కూడా వివాదానికి దారితీసింది. గతంలో వెలువడ్డ అన్ని గ్రూప్ 1 నోటిఫికేషన్ ప్రిలిమినరీ స్థాయిలో ఎలాంటి రిజర్వేషన్లను పాటించకుండానే మెయిన్స్‌కు ఎంపిక చేసేవారు. ఇదే గతంలో బాలోజీ బదావత్ కేసులోనూ, జాఫర్ సాహెబ్ కేసులోనూ ప్రస్తావించడం జరిగింది. ఇదే విషయంపై కొంత మంది అభ్యర్థులు కోర్టును ఇప్పటికే ఆశ్రయించడం జరిగింది. కాబట్టి జిఒ 55 ను సవరించకపోతే ప్రక్రియకు బ్రేక్ పడే అవకాశం ఉంది. అట్లే రోస్టర్ లో కూడా బిసి కమ్యూనిటీలో ఉన్న ఉప వర్గాలకు గల రిజర్వేషన్ వెయిటేజ్ ప్రకారం కేటాయింపులు చేయలేదని వివాదం కూడా రాజుకుంది.బిసి కమ్యూనిటీకి గల మొత్తం రిజర్వేషన్‌ను రోస్టర్‌లో లెక్కించి రిజర్వేషన్ వెయిటేజ్‌ని అనుసరించి బి(10%), డి(7%), ఇ(7%), ఇ(7%), ఇ( 4%), సి(1%)లకు వరుస క్రమస్థానాలు కేటాయించడానికి కొంత మంది అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడానికి సిద్ధమవుతున్నారు.ఇదిలా గ్రూప్ 1 కేటగిరిలో ఉన్న ఆర్‌టిఒ పోస్టుకు కనీస అర్హత డిగ్రీకి బదులుగా జిఒ 7 ద్వారా దాని కనీస అర్హతను మెకానికల్ ఇంజినీరింగ్/ ఆటోమొబైల్ ఇంజనీరింగ్ అర్హతగా మార్చడం కూడా వివాదానికి తెర లేచింది. సాధారణ పరిపాలన కలిగి ఉన్న పోస్టులకు ప్రత్యేక సాంకేతిక అర్హత అక్కర్లేదనేది కొంత మంది అభ్యర్థులు వాదిస్తున్నారు. ఇప్పటికే అభ్యర్థులు కోర్టును సైతం ఆశ్రయించారని తెలుస్తున్నది. కొత్త ప్రభుత్వం కోర్టులో ఉన్న ఈ వివాదాలన్నిటికీ ముగింపు పలికి ఒక శాశ్వత పరిష్కారాన్ని కనుగొనే దిశగా ప్రయత్నం చేసి విలువైన సమయాన్ని, డబ్బును వృథా కాకుండా చూడాలని అభ్యర్థులు మొరపెట్టుకుంటున్నారు. నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వం నిలబడి పరిష్కారం కనుగొనే దిశగా అడుగులు వేస్తుందని ఆశిద్దాం!

# మేడారంలో స్పెషల్ ఎట్రాక్షన్ గా మ్యూజియం

వరంగల్, : ఆదివాసీల జీవన విధానమే వేరుగా ఉంటుంది. ఆధునిక సమాజానికి దూరంగా అడవుల్లో, కొండల్లో జీవించే వీరంతా దాదా పుగా స్థానికంగా అడవుల్లో లభించే వాటితోనే తమకు కావాల్సిన వస్తువులు తయారు చేసుకుంటారు. ముఖ్యంగా వీరు వినియోగించే పనిముట్లు అన్ని అడవి నుంచి వచ్చినవే ఉంటాయి. మట్టిపాత్రల్లో వంట చేసుకోవడం, కర్ర బొంగుల్లో ఆహార పదార్థాలు నిల్వ ఉంచుకోవడం, గడ్డితో పేనిత తాళ్లనే వినియోగంచడం ఇలా చెప్పుకుంటే ఒకటా, రెండా వందల కొద్దీ వస్తువులు ఉంటాయి. కాలక్రమంలో వారి నుంచీ ఈ వస్తువులు మాయమవుతున్నాయి. ప్రతి పల్లెకు, గూడేలకు సైతం ఆధునిక పద్ధతులు విస్తరించడంతో చాలా మంది మైదాన ప్రాంతంలో వాడే వస్తువులనే వినియోగిస్తున్నారు. కాలగర్భం లో కలిసిపోతున్న ఈ అరుదైన వస్తువులన్నీ సేకరించి తెలంగాణ ప్రభుత్వం మేడారం జాతరలో అద్భుతమైన మ్యూజియం ఏర్పాటు చేసింది. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు ఈ అరుదైన వస్తువులను కన్ను ఆర్పకుండా చూస్తున్నారు. ఆదివాసి గిరిజనుల జీవనశైలి, వారు వాడిన వస్తువులతో మేడారంలో ఏర్పాటు చేసిన గిరిజన మ్యూజి యం ముచ్చటగొలుపుతోంది. ఈ మ్యూజియం గిరిజనుల జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. వందల ఏళ్ల క్రితం ఆదివాసీలు వాడిన వస్తువులు, ధరించిన దుస్తులను ఇక్కడ చూడొచ్చు. మేడారం జాతర ప్రాంతంలో 5 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 2018లో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేశారు.ఆదివాసి గిరిజన మ్యూజియం. గిరిజనుల జీవనం శైలిని ప్రతిబింబించేలా ఈ మ్యూజియం రూపొందించడం విశేషం.ప్రధాన ద్వారం నుంచి లోపలకి వెళ్లగానే ఆదివాసీల ఆరాధ్యుడు కొమరం భీం విగ్రహం కనిపిస్తుంది. ఆ తర్వా వనదేవతలైన సమ్మక్క, సారక్క జాతర విశేషాలతో కూడిన ప్రతిమలను ఏర్పాటు చేశారు. ఇంకొంచెం ముందుకు వెళ్లగానే ఆదివాసి గిరిజనుల వందల సంవత్సరాల క్రితం వాడిన వస్తువులు దర్శనమిస్తాయి. వేట కోసం వాడిన విల్లంబులు, బాణాలు, బరిసెలు ఇతర వేట వస్తువులు మనకు కనిపిస్తాయి. మరోవైపు పండుగ వేళల్లో ధరించే వేషధారణ సంబంధించిన దుస్తులు, డోలు వాయిద్యాలు సైతం మ్యూజియంలో భద్రపరిచారు. అడవిలో దొరికే వివిధ రకాల చెట్లు వాటి వేర్లను సైతం సందర్శకుల కోసం మ్యూజియంలో ఉంచారు. అంతేకాకుండా గిరిజనులు అలంకరణలో ఉపయోగించే చేతి కడియాలు, వడ్డానం కాళ్ళ కడియాలు, తదితర అలంకరణ వస్తువులు ఇక్కడ కనువిందు

# దళారుల దందా

నల్గొండ, : రెవెన్యూ శాఖలో వాళ్లకు ఎలాంటి సంబంధం లేదు. ప్రభుత్వం నియమించుకున్న కాంట్రాక్టు సిబ్బంది కాదు? ఏళ్ళ తరబడి రికార్డు గదిని పట్టుకొని కాలం గడుపుతున్న నియంతలు.. అధికారులను మచ్చిక చేసుకొని జేబులు నింపుతూ తాము నింపుకుంటున్న వైనం. ఇదంతా చేస్తున్నది అధికారులనుకుంటే పోరపాటే మరి..ఇదంతా రెవెన్యూ శాఖలో ఓ ఇద్దరు వ్యక్తులు సాగిస్తున్న వసూళ్ళ దందా. ఏదైనా పని మీద కార్యాలయం లోపలికి వెళుతుంటే అడ్డుకునే పరిస్థితిలో ఈ కార్యాలయంలో ఓ ప్రైవేటు వ్యక్తులు ఏకంగా ఇరవై ఏళ్ళుగా రాజ్యమేలుతున్నారు. సామన్య ప్రజలను పట్టి పీడిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. ఇది నల్గొండ జిల్లాలోనే అతి పెద్ద రెవెన్యూ డివిజన్ మిర్యాలగూడ మండల రెవెన్యూ కార్యాలయంలో జరుగుతున్న ప్రైవేట్ వ్యక్తుల పాలన. మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయంలో వెంకట్ రెడ్డి అనే ప్రైవేట్ వ్యక్తి అతి విలువైన రికార్డు గదిలో యధేచ్ఛగా విధులు నిర్వహిస్తున్నాడు. జూనియర్ అసిస్టెంట్ నుంచి తహసీల్దార్ వరకు ఎంతో మంది అధికారులు మారిన ఇతను మాత్రం రికార్డులు భద్రపరిచిన గదిని వదలకుండా దందా సాగిస్తున్నాడు. పట్టణ, మండల పరిధిలో భూముల ధరలు పెరగడం, ధరణిలో లోటుపాట్లను ఆసరాగా చేసుకొని ఆ వ్యక్తి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడు. రికార్డులపై అవగాహన పెంచుకున్న ఆయన అధికారులను మచ్చిక చేసుకొని దందా చేస్తున్నాడు.కార్యాలయంలో పహణీ నకలు కోసం ధరఖాస్తులు భారీ సంఖ్యలోనే వస్తుంటాయి. అయితే వాటి పహాణిలు, అమెండ్‌మెంట్ రికార్డుల నఖలకు రూ. 500 నుంచి రూ. 5000 వేల వరకు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడు. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందనే ఆరోపణలున్నాయి. వసూలు చేస్తున్న దందాలో అధికారులకు కూడా పాలుపంచుతుండటం వల్ల ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. అధికారి స్థాయిని బట్టి వసూలు చేసిన డబ్బులను పంపకాలు చేయడం అలవాటుగా చేసుకొని అధికారులు మెప్పు కూడా పొందుతున్నాడుమండల తహసీల్దార్ కార్యాలయంలో వెంకట్ రెడ్డితో పాటు మరో వ్యక్తి కూడా దందా చేస్తున్నాడనే ఆరోపణలున్నాయి.ఇద్దరు కూడా గత 20 ఏళ్లుగా ఇక్కడే ఉండి దందా నడిపిస్తున్నారు. ఒకరు రికార్డు గదికి పరిమితమైతే మరొకరు కుల, ఆదాయ, పహణీ, పుట్టిన తేది సర్టిఫికేట్‌లు, భూమిల మార్పడి వంటివి చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నాడు. ఈ ఇద్దరి వ్యవహారంపైనే ఉన్నతస్థాయి అధికారులు హెచ్చరించిన తీరు మార్చుకోలేదని విమర్శలు ఉన్నాయి. అనధికారికంగా రికార్డు గదిలో విధులు నిర్వహిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న సదరు వ్యక్తి పై గతంలో ఉన్నతాధికారులు హెచ్చరించారు. గతంలో ఇక్కడ పని చేసి బదిలీపై వెళ్లిన డివిజన్ స్థాయి అధికారి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.ఆ సమయంలో పోలీస్ స్టేషన్‌లో ఈ ప్రవేట్ వ్యక్తులు ఇద్దరు కార్యాలయంలోకి వెళ్లితే రూ.50 వేల జరిమానా విధించాలని బాండ్ పేపర్ మీద హామీ పత్రం రాసిచ్చిన ట్లు తెలిసింది. ఇటు రెవెన్యూ , అటు పోలీస్ అధికారుల చర్యలు లేకపోవడంతో దందా మళ్లీ మొదలుపెట్టినట్లు ప్రచారం జరుగుతుంది. పేరుకే జూనియర్ అసిస్టెంట్ : ఈ కార్యాలయంలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ పేరుకు మాత్రమేనని ప్రజలు పేర్కొన్నారు. దందా సాగిస్తున్న వ్యక్తులు జూనియర్ అసిస్టెంట్‌ను లెక్క చేయకుండా రికార్డు భద్రపరచిన గది ఇష్టానుసారంగా వినియోగించుకుంటారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పహణి, అమెండ్‌మెంట్ రికారు&థలు సైతం ఆ దళారులె?కే అప్పగిస్తుండటం గమనర్హం. దీంతో రికార్డుల భద్రతపై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అక్రమ వసూళ్లలో ఈ దళారులు యుపీఐ కార్డుల ద్వారా కూడా సొమ్ము చెల్లించుకుంటున్నారు. రోజుకు వీరి ఆదాయం ఐదు వేల నుంచి పదివేల వరకు ఉంటుందని ప్రచారం. ఇంత తతంగం కళ్ల ముందు జరుగుతున్న ఏమీ పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. దీంతో దళారుల వసూళ్ళలో అధికారులకు భాగస్వామ్యం ఉందనడంలో సందేహం లేదని ఆరోపణలున్నాయి.

# హైటెన్షన్..

అనంతపురం: అధికార పార్టీలో టికెట్ల ప్రకటనతో అసంతృప్తులు బయటపడుతుంటే.. ప్రతిపక్ష టీడీపీలో ఇంకా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ దశలోనే.. అసంతృప్తి రాజుకుంటోంది. అభ్యర్థుల ఎంపిక, టికెట్ల కేటాయింపుపై పార్టీ ఎలాంటి ప్రకటన చేయకున్నా.. మీడియాలో జరుగుతున్న ప్రచారంతోనే తీవ్రంగా రియాక్ట్ అవుతున్నారు నేతలు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ఎంపీ సీట్లకు అభ్యర్థులు ఖరారయ్యారంటూ జరుగుతున్న ప్రచారంపై ఆ ఇద్దరు నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

తీవ్ర అసంతృప్తిలో ఆ ఇద్దరు నేతలు..

ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు ఎంపీ సీట్లు ఉన్నాయి. ఇందులో ఒకటి అనంతపురం కాగా, మరొకటి హిందూపురం.. ఈ రెండు సీట్ల నుంచి ఇద్దరు బీసీ నేతలను పోటీకి పెట్టాలని తెలుగుదేశం పార్టీ భావిస్తోంది. గత ఎన్నికల్లో అనంతపురం నుంచి పోటీచేసిన జేసీ దివాకర్‌రెడ్డి కుమారుడు పవన్‌కుమార్ రెడ్డికి ఇదే విషయం తేల్చిచెప్పింది అధిష్టానం. దీంతో బీసీ నేతలను బరిలోకి దింపడం పక్కా అన్న విషయం తేలిపోయింది. అయితే పార్టీ పరిశీలనలో బీసీ నేతలు అయిన కాల్వ శ్రీనివాసులు, బీకే పార్థసారథి పేర్లు ఉన్నట్లు కొన్నిరోజులుగా ప్రచారం జరుగుతుండటంతో.. ఆ ఇద్దరు నేతలు అసంతృప్తి చెందుతున్నారని చెబుతున్నారు.

అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిపై ఉత్కంఠ..

అనంతపురం పార్లమెంట్‌కు కాల్వ శ్రీనివాసులు, హిందూపురం లోక్‌సభ అభ్యర్థిగా బీకే పార్థసారథిని నిలుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. కాల్వ శ్రీనివాసులు బోయ సామాజిక వర్గం నేత కాగా, బీకే పార్థసారథి కురబ సామాజికవర్గానికి చెందిన వారు. ఈ ఇద్దరినీ పార్లమెంట్ బరిలో నిలిపితే బీసీలకు సముచిత ప్రాధాన్యం ఇచ్చినట్లు అవుతుందని టీడీపీ ఆలోచిస్తుందని చెబుతున్నారు. అయితే కాల్వ శ్రీనివాసులు ఈ ప్రచారాన్ని కొట్టిపడేస్తున్నారు. గతంలో రాయదుర్గం ఎమ్మెల్యేగా పనిచేసిన కాల్వ శ్రీనివాసులు.. మళ్లీ అదేసీటును ఆశిస్తున్నారు. అధిష్టానం కూడా తనకు రాయదుర్గం సీటు ఇస్తానని హామీ ఇచ్చిందని ఆయన చెబుతుండటంతో అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిపై ఉత్కంఠ ఏర్పడుతోంది.

రాయదుర్గం టికెట్ రేసులో దీపక్ రెడ్డి, పూలనాగరాజు..

అయితే తాను రాయదుర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని కాల్వ శ్రీనివాసులు చెబుతుండటం పార్టీ ధిక్కారస్వరంగా ఆయన వ్యతిరేక వర్గం ప్రచారం చేస్తోంది. కాల్వ శ్రీనివాసులు ఆశిస్తున్న రాయదుర్గం అసెంబ్లీకి సీనియర్ నేత దీపక్‌రెడ్డి పేరుతోపాటు పూల నాగరాజు అనే నేత పేరు పరిశీలిస్తున్నారంటున్నారు. ఎంపీగా పోటీకి కాల్వ విముఖత ప్రదర్శిస్తే.. రాయదుర్గం సీటుకు తీవ్ర పోటీ ఉన్నట్లే భావిస్తున్నారు.

పెనుకొండ టీడీపీ అభ్యర్థిని నేనే అని ప్రకటించేశారు..

ఇక హిందుపురం లోక్‌సభ టీడీపీ అభ్యర్థిగా ప్రచారం జరుగుతున్న బీకే పార్థసారథి కూడా విముఖంగా ఉన్నారంటున్నారు. ప్రస్తుతం హిందూపురం పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న పార్థసారథి పెనుగొండ అసెంబ్లీ సీటును ఆశిస్తున్నారు. ఇదే సీటును కురబ సామాజికవర్గానికి చెందిన మహిళా నేత సవిత ఆశిస్తున్నారు.వైసీపీ కూడా ఈ నియోజకవర్గం నుంచి మహిళా నేత, మంత్రి ఉషశ్రీ చరణ్‌ను రంగంలోకి దింపుతోంది.

# పోటీకి రెడీ అవుతున్న కాంగీ నేతలు

అనంతపురం, : అనంతపురంజిల్లా....ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. కాకలు తీరిన రాజకీయ ఉద్దండులతో రాష్ట్ర రాజకీయాలపై బలమైన ప్రభావం చూపేవారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో జిల్లాలో పార్టీ ఓ వెలుగు వెలిగింది. రాష్ట్ర విభజన పాపం మూటగట్టుకున్న కాంగ్రెస్.... అనంతరం ఆంధ్ర ప్రదేశ్ లో అడ్రస్ లేకుండా పోయింది. ఏపీ కాంగ్రెస్ ఇక బతకడం కష్టమేనన్నారు.కానీ దశాబ్దాలపాటు తిరుగులేని రాజకీయం చేసిన కాంగ్రెస్ కు గ్రామస్థాయి నుంచి బలమైన కేడర్ ఉంది. కానీ వారికి మార్గనిర్దేశం చేసే నాయకుడే లేకపోవడంతో నిస్తేజంగా ఉన్న వారందరికీ షర్మిల రాక నూతనోత్సాహం వచ్చింది. రాజశేఖర్ రెడ్డి బిడ్డగా రాజకీయాల్లోకి అడుగుపెట్టిన షర్మిల...పీసీసీ బాధ్యతలు తీసుకున్న వెంటనే రాష్ట్రవ్యాప్తంగా పర్యటనకు శ్రీకారం చుట్టింది. పాతతరం నాయకులను కలుస్తూ...పార్టీలోకి ఆహ్వానిస్తోంది. తన తండ్రితో సన్నిహితంగా మెలిగిన వాళ్లను కలిసి తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుతోంది.రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించిన షర్మిలఅనంతపురం జిల్లాలోనూ అడుగుపెట్టింది. రాజన్న బిడ్డ రాకతో కాంగ్రెస్ నాయకుల్లో ఎక్కడ లేని ఉత్సాహం వచ్చింది. పెద్దఎత్తున ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఆ ఊపు కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. కీలకమైన నేతలు తిరిగి రెగ్యూలర్ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడంతోపాటు...కొత్తగా పార్టీలో చేరే వారితో కాంగ్రెస్ ఫుల్ జోష్ మీదు ఉంది. రానున్న ఎన్నికల్లో తప్పకుండా ప్రధాన పార్టీలకు దీటుగా సమాధానం ఇస్తామని ఇప్పటికే ప్రకటించిన షర్మిల...అందుకు అనుగుణంగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఈనెల 11వ తేదీ సత్యసాయి జిల్లా మడకశిరనియోజక వర్గం లో వైఎస్ షర్మిల బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి...మళ్లీ పార్టీకి జవసత్వాలు అందించాలని భావిస్తున్న సీనియర్ నేతలు మాజీమంత్రులు రఘువీరారెడ్డి,శైలజానాథ్ఏర్పాట్లను ఘనంగా నిర్వహిస్తున్నారు. పదేళ్లపాటు పిలిచి టిక్కెట్ ఇస్తామని బ్రతిమాలినా ముందుకు రాని నేతలు....షర్మిల రాకతో పార్టీ టిక్కెట్ల కోసం ఎవరి ప్రయత్నాలు వారు ఉన్నారు. వైసీపీలో టిక్కెట్లు రాని వారు...సీఎం జగన్ పై గుర్రుగా ఉన్నా తెలుగుదేశంలోకి వెళ్లలేని వారికి కాంగ్రెస్ మంచి ప్రత్యామ్నాయ వేదిక.అలాంటి అసంతృప్తి నేతలంతా ఇప్పుడు కాంగ్రెస్ నేతలతో టచ్ లోకి వచ్చారు.అనంతపురం జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడానికి సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా వైసిపి అధిష్టానం నలుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు లేవని ఇప్పటికే స్పష్టం చేసింది. వీరిలో సింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి ఉన్నారు. ముఖ్యంగా రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వైసీపీలో టికెట్ కేటాయించకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై వైసీపీకి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ప్రస్తుతం కాపు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో నిలుస్తున్నట్లు స్పష్టమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కదిరి ఎమ్మెల్యే సిద్ధారెడ్డి కాంగ్రెస్ నుంచి పోటీ పోటీ చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి సైతం హస్తం గూటికి చేరనున్నట్లు తెలుస్తోంది. అదే బాటలో సింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సైతం షర్మిలకు ఆపన్న హస్తం అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. మారిన రాజకీయ పరిణామాలు కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా షర్మిలకు కలిసొచ్చేలా ఉన్నాయి. వైసీపీ, తెలుగుదేశం నుంచి టిక్కెట్లు రాని నేతలంతా కాంగ్రెస్ కు క్యూ కట్టే అవకాశం ఉంది.

# జగన్ కి షాక్ ఇస్తారా...!?

అమరావతి, నెల్లూరు జిల్లాలో బలమైన నాయకుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. అంగబలం అర్థబలం గట్టిగా ఉన్న నేత. ఆయనకు జగన్ 2018లో రాజ్యసభ సీటు ఇచ్చారు అంటేనే ఆయన టాలెంట్ నాడే గుర్తించినట్లుగా భావించాలి. మేకపాటి రాజమోహన్ రెడ్డి తరువాత మరీ నెల్లూరులో పార్టీలో ముఖ్యుడిగా నిలిచారు వేమిరెడ్డి. పార్టీ పట్ల విధేయతతో ఉంటూ అన్ని రకాలుగా సహకరించే వేమిరెడ్డి ఇపుడు జగన్ కి షాక్ ఇవ్వబోతున్నారా అన్న చర్చకు తెర లేచింది. వేమిరెడ్డి రెడ్డి తన సతీమణి ప్రశాంతికి నెల్లూరు అర్బన్ అసెంబ్లీ టికెట్ ఆశించారు. అలాగే జగన్ కూడా ఇస్తారని అనుకున్నారు. ఎందుకంటే ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు ఎంపీగా నిలబెట్టబోతున్నారు. ఆయన తన పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యే సీట్ల విషయంలో సలహాలు ఇవ్వడం కూడా సహజం. పైగా అందరినీ గెలిపించుకోవాల్సి ఉంటుంది. నెల్లూరు వైపు చూస్తే మరో జిల్లాకు చెందిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కి వేమిరెడ్డికి పడ్డాడు, అందుకే ఆయనకు టికెట్ ఇవ్వవద్దు అని చెప్పారు. దాని ప్రకారం వైసీపీ అధినాయకత్వం అనిల్ ని ఏకంగా జిల్లాలు మార్చి గుంటూరు నర్సారావుపేట ఎంపీ టికెట్ ఇచ్చింది. అది ఒకే అనుకున్న వేమిరెడ్డి కోరిక మేరకు ఆయన సతీమణికి టికెట్ ఇవ్వకుండా అనిల్ కుమార్ అనుచరుడు అయిన ఖలీల్ కి టికెట్ ఇవ్వడంతో వేమిరెడ్డి మందలిస్తున్నారు అని టాక్. పార్లమెంట్ మధ్యతరహా బడ్జెట్ సమావేశాల కారణంగా ఆయన ప్రస్తుతం ఢిల్లీలో ఉంటున్నారు. గత రాత్రి విడుదల చేసిన ఆరవ జాబితా తరువాత నుంచి వేమిరెడ్డి ఏకంగా అధినాయకత్వానికి రాలేదు. ఏకంగా తన ఫోన్ ని స్విచాఫ్ చేశారని గాసిప్స్ వినిపిస్తున్నాయి. అంతే కాదు నెల్లూరు ఏర్పాటు తన అనుచరులకు ఆయన ఫోన్ చేసి పార్టీ కార్యక్రమాలను ఆపు చేశారని అంటున్నారు. దీనిని బట్టి వేమిరెడ్డి ఏమి ఆలోచిస్తున్నారో అర్థం కావడం లేదు అంటున్నారు. వేమిరెడ్డి వైఖరితో వైసీపీ అధినాయకత్వం మల్లగుల్లాలు పడుతోంది అని టాక్. ఆయన ఫోన్ కి దగ్గరలో ఉన్న అనుచరుల ద్వారా అయినా ఫోన్ కలిపే ప్రయత్నం చేస్తున్నా అవేమీ వర్కౌట్ కావడం లేదు. ఇటీవల కాలంలో వేమిరెడ్డి అధినాయకత్వం వైఖరి పట్ల కాస్త గుర్రుగా ఉంటున్నారని టాక్. పైగా ఈ తరహా రాజకీయాలు చేయలేమని సన్నిహితులతో ఆయన రాజకీయ వైరాగ్యం ప్రాటించినట్లుగా కూడా చెప్పారు. ఇపుడు ఆయన ఏమైనా సంచలన నిర్ణయం దిశగా అడుగులు వేస్తారా అన్నది చర్చకు వస్తుంది. ఇప్పటికే నెల్లూరు జిల్లాలో బలమైన రెడ్లు చాలా మంది పార్టీని వీడిపోయారు. ముగ్గురు ఎమ్మెల్యేలు గుడ్ బై చెప్పారు. వేమిరెడ్డి అలాంటి నిర్ణయం తీసుకుంటే వైసీపీకి అది బిగ్ షాక్ గా పరిణమిస్తుంది అంటున్నారు. ఎలాగోలా వేమిరెడ్డిని టచ్ లోకి తెచ్చుకుని ఆయనకు నచ్చచెప్పాలని వైసీపీ చూస్తోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# బీజేపీ ఛాయ్ పే చర్చ

సికింద్రాబాద్: మరోసారి మోడీ ప్రభుత్వం అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి, బీజేపీకి తెలంగాణలో అత్యధిక పార్లమెంట్ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కార్యాచరణ మొదలైనట్లు మధ్యప్రదేశ్ బీజేపీ ఇంచార్జ్ మురళీధర్ రావు స్పష్టం చేశారు.. సిద్ధాంతాలు,కార్యకర్తలే పట్టుకొమ్మలు గా నమ్ముకున్న ఏకైక పార్టీ బీజేపీ అని వెల్లడించారు.. మారేడు పల్లిలో జరిగిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా స్థానికులు 1000 సంవత్సరాల కిందటి పురాతన శాలివాహన నాణాన్ని ఆయనకు బహూకరించారు.. అనంతరం జరిగిన చాయిపే చర్చ కార్యక్రమంలో యువకులు మహిళలకు దేశంలో భాజపా ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తూ పలు అంశాలపై చర్చించారు..

# గేమ్ చేంజర్!.. షర్మిల పక్కా ప్లాన్



అమరావతి,పీసీసీ అధ్యక్షురాలు షర్మిల తన పుట్టినింటి నుంచే దూకుడు పెంచారు. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా అడుగులేస్తున్నారు. ప్రధానంగా తన తండ్రి వైఎస్సార్ సమకాలీకులపై దృష్టి సారించారు. తండ్రి సన్నిహితుల సూచనలు, సలహాలతో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. పాత కాపులను తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా తన వ్యూహాలకు పదును పెడుతూ%"% సొంత జిల్లా కడప నుంచే పావులు కదుపుతున్నారు. తన చిన్నాన్న వైఎస్. వివేకానంద రెడ్డి కుమార్తె సునీత.. ఆయన సతీమణి సౌభాగ్యమ్మను ఎన్నికల బరిలో దించే యత్నం చేస్తున్నారు. కరుడుకట్టిన కాంగ్రెస్ వాది, మాజీ మంత్రి డీఎల్. రవీంద్రారెడ్డితో భేటీ అయ్యారు. అంతేకాకుండా అహ్మదుల్లా వంటి సీనియర్లను పార్టీలో చేర్చుకోవడంతో షర్మిల దూకుడుపెంచారు. కాంగ్రెస్ కేడర్‌లో జోష్ తీసుకొస్తున్నారు. పీసీసీ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యతల స్వీకరణతో కడప జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. ఆమె జిల్లా పర్యటన జోష్ నింపింది. ఆమె ప్రభావం కపడ జిల్లాపై ఏ మేరకు ఉంటుంది?, గతంలో పార్టీ వీడిన నేతలు తిరిగి వస్తారా?.. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి వ్యూహాలను అమలు చేస్తారు? ఉనికి చాటుతారా? అంటూ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ ప్రారంభమైంది. కానీ, మాజీ మంత్రి అహమదుల్లాను కాంగ్రెస్ లో చేర్చుకొని ఆమె స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. మరికొందరు నేతలు అహమదుల్లా బాటలోనే కాంగ్రెస్ లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

రాష్ట్ర విభజనతో కాంగ్రెస్‌కు తీవ్ర నష్టం..

రాష్ట్రంలో పూర్తిగా డీలాపడిన కాంగ్రెస్ పార్టీ షర్మిల చేరికతో పుంజుకుంటుందనే ఆశాభావం ఆ పార్టీలో స్పష్టంగా కనిపిస్తోంది. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ, ప్రస్తుత సీఎం జగన్‌కు సోదరి కావడంతో రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ప్రధానంగా ఆమె చేరిక కడప జిల్లాలో ఎటువంటి రాజకీయ సమీకరణలకు దారితీస్తుందోనని చర్చ ఊపందుకుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాలో దేదీప్యమనంగా వెలుగొందింది. పలువురు నేతలు రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందారు. కానీ, వైఎస్సార్ అకాల మరణం, ఆయన తనయుడు జగన్ వైసీపీ పేరుతో సొంత పార్టీ ఏర్పాటు చేయడం.. ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించడంతో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లాలో పూర్తిగా నష్టపోయింది. కార్యకర్తలు సైతం ఆ పార్టీ వైపు కన్నెత్తి చూడలేదు. అప్పటివరకు కాంగ్రెస్‌లోని మెజారిటీ నేతలు అందరూ జగన్ వెంట వైసీపీలో చేరిపోయారు. దీంతో కాంగ్రెస్ ఖాళీ అయింది. ఆ పార్టీని వైసీపీ పూర్తిగా ఆక్రమించింది.

కోలుకోలేని స్థితిలో కాంగ్రెస్..

2014, 19 ఎన్నికల్లో జిల్లాలో వైసీపీ క్లీన్ స్వీప్ చేసింది. కాంగ్రెస్ పార్టీ మాత్రం నేటికీ కోలుకోలేక పోతోంది. ఆ పార్టీ పరిస్థితి రోజు రోజుకు దిగజారుతూ వచ్చింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటింగ్ శాతం చూస్తే ఆ పార్టీ ఉనికి ఎంత దయనీయంగా మారిందో ఊహించవచ్చు. ఇప్పటికీ జిల్లా, నియోజకవర్గ స్థాయిలో బలమైన నాయకత్వం లేదు. చెప్పుకోదగ్గ నేతలే కరువయ్యారు. ప్రస్తుతం వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడం, ఆమె పిసిసి అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టడంతో తిరిగి పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని జిల్లా నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అందుకు తగ్గట్టే ఆమె అడుగులు పడుతున్నాయి.

పార్టీపై ఆసక్తి చూపని లీడర్లు..

రాష్ట్ర విభజనతో కాంగ్రెస్?పై తీవ్ర ఆగ్రహంతో ఉన్న ప్రజల ముందుకు వెళ్లలేక కొంతమంది సీనియర్ నేతలు తటస్థంగా ఉండిపోయారు. ఫలితంగా 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా ముందుకు రాలేదు. కడప జిల్లాలో పార్టీ తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంది. తులసీరెడ్డి వంటి ఒకరిద్దరు నేతలు మినహా కాంగ్రెస్ నేతలంతా ఎవరి దారి వారుచూసుకున్నారు. కేవలం ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు మాత్రమే కొనసాగుతూ వస్తున్నారు. 2019 ఎన్నికల్లో కూడా ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు కీలక నాయకులు ఆసక్తి చూపలేదు. పోటీ చేసిన అభ్యర్థులకు కూడా నోట కంటే కూడా తక్కువ ఓట్లు నమోదు అయ్యాయి.

నోటా కంటే తక్కువ ఓట్లు..

గత అసెంబ్లీ ఎన్నికల్లో కడప పార్లమెంటు స్థానానికి గుండ్లకుంట శ్రీరాములు పోటీ చేయగా 8341 ఓట్లతో 0.68 శాతం సాధించారు. కడప అసెంబ్లీ స్థానం నుంచి నజీర్ అహ్మద్ 1.12 శాతంతో 1863 ఓట్లు సాధించారు. ప్రొద్దుటూరు అసెంబ్లీ స్థానం నుంచి గొర్రె శ్రీనివాసులు పోటీచేసి 1.35 శాతంతో 2454 ఓట్లు, జమ్మలమడుగు అసెంబ్లీ స్థానం నుంచి వెన్నపూస సులోచన పోటీ చేసి 0.28 శాతంతో కేవలం 570 ఓట్లు మాత్రమే సాధించారు. కమలాపురం అసెంబ్లీ స్థానం నుంచి పొట్టిపాటి చంద్రశేఖర్ రెడ్డి పోటీ చేసి 1.26 శాతంతో 1997 ఓట్లు సాధించారు. మైదుకూరు నియోజకవర్గం నుంచి కే. మల్లికార్జున మూర్తి పోటీ చేసి 2.14 శాతంతో 3617 ఓట్లు, బద్వేల్ నుంచి మాజీ ఎమ్మెల్యే కమలమ్మ పోటీ చేసి 1.49 శాతంతో 2337 ఓట్లు, పులివెందుల నియోజకవర్గం నుంచి వి.శ్రీనివాసరెడ్డి పోటీ చేసి 0.68 శాతంతో 1230 ఓట్లు సాధించారు.

కాంగ్రెస్ పరిస్థితి దయనీయం..

ఈ ఓట్ల లెక్కలను చూస్తేనే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి జిల్లాలో ఎంత దయనీయంగా మారిందో ఊహించవచ్చు. కేవలం ద్వితీయ నాయకులు మాత్రమే ప్రస్తుతం పార్టీలో కొనసాగుతున్నారు. వారిలో కాస్త ఉత్సాహంగా ఉన్న నేతలకు విభాగాల పదవులు కట్టబెట్టి పార్టీని నడిపిస్తున్నారు. షర్మిల రాకతో వచ్చే ఎన్నికల్లో ఓటింగ్ శాతం ఏం మేరకు పెరుగుతుందో వేచి చూడాల్సి ఉంది. షర్మిల చీల్చే ఓట్ల పైనే అధికార వైకాపా, ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల భవితవ్యం ఆధారపడి ఉందని చెప్పవచ్చు.

బాబాయ్ కుటుంబానికి గాలం

షర్మిలకు జిల్లాలో ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆమెకు జిల్లా రాజకీయాలపై పూర్తి అవగాహన ఉంది. చాలామంది మాజీ కాంగ్రెస్ నేతలతో నేరుగా పరిచయం ఉంది. పీసీసీ బాధ్యతలు చేపట్టిన ఆమె వెంట నడిచేందుకు జిల్లా కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నాయి. పార్టీని వీడిన ముఖ్య నేతల నిర్ణయం ఎలా ఉన్నా.. ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు తిరిగి వచ్చే అవకాశం ఉంది. కానీ జిల్లాలో పూర్తిగా చచ్చుబడిపోయిన కాంగ్రెస్ కు జవసత్వాలు నింపాలంటే అంతకుమించి వ్యూహాలకు పదును పెట్టాలని షర్మిల నిర్ణయించారు. అందులో భాగంగానే బాబాయ్, మాజీ మంత్రి వివేకానంద రెడ్డి కుటుంబాన్ని కాంగ్రెస్ లో చేర్చుకునేందుకు యత్నిస్తున్నారు. ఇటీవల కడప పర్యటనకు వచ్చిన షర్మిల వివేక కుమార్తె సునీతతో చర్చించినట్లు సమాచారం. సునీత లేదా వివేక సతీమణి సౌభాగ్యమ్మను కడపలో పోటీకి దింపేందుకు షర్మిల యత్నించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి డియల్. రవీంద్రారెడ్డి తోనూ ఆమె నేరుగా చర్చించారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఆమె కోరారు. ఈ భేటీలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

సీనియర్లతో చర్చలు?

షర్మిల ఇడుపులపాయ సందర్శన నేపథ్యంలో మాజీ మంత్రి అహమదుల్లా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు షర్మిల పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈయన వైయస్ రాజశేఖర్ రెడ్డి కి అత్యంత సన్నిహితుడుగా మెలిగారు. వైఎస్ మరణం, రాష్ట్ర విభజన నేపథ్యంలో అహమ్మదుల్లా కాంగ్రెస్ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రస్తుతం షర్మిల నాయకత్వంలో తిరిగి కాంగ్రెస్ పార్టీ తీర్థం తీసుకున్నారు. అదేవిధంగా బద్వేలు తెలుగుదేశం నాయకురాలుగా గుర్తింపు పొందిన విజయ జ్యోతి, రాజంపేట మాజీ ఎమ్మెల్యే రత్న సభాపతి తనయుడు బండారు నటరాజ్, సంఘ సేవకులు మౌలాలి షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరికొందరితో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రఘువీరారెడ్డి సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. జిల్లా సీనియర్ నేతలు వేచి చూసే ధోరణితో వివరిస్తున్నారు.

ఆది నుంచే దూకుడు

పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు తీసుకున్న మొదటి రోజు నుంచే దూకుడుగా వ్యవహరించాలని షర్మిల నిర్ణయించారు. పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తూనే పీసీసీ చీఫ్ గా ఎన్నికల వరకు ప్రజల్లోనే ఉండాలని ఆమె డిసైడ్ అయ్యారు. తన లక్ష్యం ఏంటో నిర్ణయించుకున్న షర్మిల వ్యూహాత్మకంగా అడుగులకు సిద్దమయ్యారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, పోలవరం నిర్మాణం, రైల్వే జోన్, రాజధాని నిర్మాణం సహా అన్ని విభజన హామీల అమలు కాంగ్రెస్ తోనే సాధ్యమంటూ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. వైసీపీ, టీడీపీ పార్టీలు బీజేపీతో కలవటం పైన ప్రధానంగా ప్రస్తావిస్తూ ముందుకెళ్తున్నారు. ప్రత్యేక హెూదా పైన శుక్రవారం ఢిల్లీ వేదికగా దీక్షలు చేపట్టారు. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని షర్మిల ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది.ఏది ఏమైనా సొంత జిల్లా కడప పై షర్మిల ఎటువంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాల్సి ఉంది.

# యాసంగి సాగేనా !



కొల్లాపూర్, : ఈ యాసంగి సీజన్‌లో వరి సాగుపై రైతుల్లో అయోమయం నెలకొన్నది. కృష్ణానది నీటిని ఎంజీకేఎల్ఐ ద్వారా నాలుగు వారాల కిందట మోటర్లు పంపింగ్ చేసి ఎల్లూరు, సింగవట్నం, జొన్నలబొగుడ, గుడిపల్లిగట్టు రిజర్వాయర్లకు తరలించారు. అయితే, ఆయా రిజర్వాయర్ల పరిధిలో ఉన్న చెరువులు, కుంటలను మొక్కుబడిగా నింపారు. మూడు వా రాలుగా ఎంజీకేఎల్ఐ కాల్వలో నీళ్లు పారడంలేదు. వానకాలంలోనూ కృష్ణానదికి ఎగువ నుంచి వరద రాకపోవడంతో నీటి మట్టం పెరగలేదు. దీంతో రెండు వా రాలుగా ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టులో మోటర్ల పంపింగ్ నిలిచిపోయింది. ఈ నేపథ్యం లో గతేడాది కంటే ఈ యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గేటట్లు కనిపిస్తున్నది. చె రువులు, కుంటల్లో నీరు అం తంత మాత్రంగానే ఉన్నాయి. ఈ నీళ్లు వచ్చే వేసవిలో పశువులకు దాహం తీర్చనున్నదని రైతులు చెబుతున్నారు. ఉన్న కొద్దిపాటి నీటితో వరి సాగు చేస్తే మూగజీవాలకు దాహం తీర్చడం కూడా కష్టంగా మారుతుందంటున్నారు. గత యా సంగిలో కొల్లాపూర్ డివిజన్‌లోని నాలుగు మండలాల పరిధిలో 30 వేల పైచిలుకు ఎకరాల్లో వరి సాగు కాగా.. ప్రస్తుతం 27 వేల ఎకరాల్లో సాగు చేయనున్నట్లు వ్యవసాయశాఖ అధికారుల అంచనా. అయితే ప్రస్తుతం కొల్లాపూర్ మండలంలో 7 వేల ఎకరాల్లో వరి సాగు కానున్నదని అధికారులు చెబుతున్నారు.ఎల్లూరు రిజర్వాయర్ కింద 800 ఎకరాలు ఆయకట్టు, సింగవట్నం రిజర్వాయర్ ఆయకట్టు కింద ఏడు గ్రామాల పరిధిలో నాన్ ఆయకట్టు కలుపుకొని 4 వేల ఎకరాలు సాగు కావాల్సి ఉండగా.. ఇప్పుడు మా త్రం మొదటి ఆయకట్టు కింద సింగవట్నం, జావాయిపల్లి రైతులు మాత్రమే వరినాట్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. మండలంలో అక్కడక్కడా చెరువుల కింద వరి నా ట్లు పెడుతున్నారు. పెంట్లవెల్లి మండలంలో 2 వేలు, కోడేరులో 8 వేలు, పెద్దకొత్తపల్లి మండలంలో 10 వేల ఎకరా ల్లో వరి సాగు కానున్నదని అధికారుల అంచనా. ప్రస్తుతం నీటి లభ్యత లేకపోవడంతో యాసంగి సాగుపై నీలినీడలు కమ్ముకున్నాయి. ఒక పక్క కృష్ణానదిలో నీరు అడుగంటిపోవడం, చెరువులు, కుంటల్లో అంతంత మాత్రంగానే నీరు ఉండడంతో అధికా రుల అంచనాలు తలకిందులు కానున్న ట్లు కనిపిస్తున్నది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే కొల్లాపూర్ డివిజన్ మొత్తంలో ఈ యాసం గిలో 15 వేల ఎకరాల్లోపే వరి సాగు కానున్నది. సుమారు 12 వేల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గనున్నదని రైతులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా మార్కెట్‌లో బియ్యం ధరలకు రెక్కలొచ్చాయి.యాసంగి పంట సీజన్ పూర్తయిన తరువాత బియ్యం ధరలు మరింతగా పెరిగే అవకాశం ఉన్నది. ముందుగానే నదిలో అడుగంటిన నీరు.. ఈ వానకాలంలో కృష్ణానది కూడా పూర్తి స్థాయిలో నిం డకపోవడం, దిగువన శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా సాగర్‌కు నీరు విడుదల కావడం, అలాగే ఎగువన సంగమేశ్వరం సమీపంలో పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి లిఫ్టుల నుంచి నదీ జలాలను రాయలసీమకు తరలించుకుపోవడంతో నది అ డుగంటిపోయింది. ఐదారేండ్లలో ఇలాంటి పరిస్థితులు కృ ష్ణానదికి దాపురించలేదు. నదిలో ఇప్పుడున్న నీటి పరిస్థితి వాస్తవంగా మార్చి, ఏప్రిల్ నెలల్లో ఉండాలి. ఇలాంటి పరిస్థితుల్లో యాసంగిలో వరి సాగుపై రైతులు ఎటూ తేల్చుకోలేకపోతున్నట్లు తెలుస్తున్నది.

# ప్రత్యేక హోదా సాధ్యమేనా

న్యూఢిల్లీ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేకహోదా అనేది భారీ ఎన్నికల ప్రచార అంశం. రెండు ఎన్నికలను ఆ అంశం ప్రభావితం చేసింది. అయితే రెండు సార్లు హామీ నెరవేరలేదు. రెండు సార్లు రెండు రాజకీయ పార్టీలు లాభపడ్డాయి. ఇప్పుడు మరో సారి ఆ టాపిక్ ను ఎత్తేందుకు ప్రధాన రాజకీయ పార్టీలు సిద్ధంగా లేవు. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం దూకుడుగా ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తోంది. దీక్షలు , ధర్నాలతో ముందుకు వెళ్తోంది. సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ కూడా అదే చేస్తున్నారు. ఇతర ప్రజా సంఘాలు కూడా తెరపైకి వస్తున్నాయి. ఎన్నికల్లో ఈ అంశం ద్వారా ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకహోదా అంశంపై ప్రధాన రాజకీయ పార్టీలు ఎప్పుడో మాట్లాడటం మానేశాయి. టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీ పార్టీలు ప్రత్యేకహోదాను ఎన్నికల అంశంగా చేసేందుకు ఆసక్తిగా లేవు. కానీ షర్మిలతో పాటు జై భారత్ నేషనల్ పార్టీ చీఫ్ జేడీ లక్ష్మినారాయణ హోదా అంశాన్ని గట్టిగా తెరపైకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు ఢిల్లీ రాజకీయాలకు ముడి పెడుతున్నారు. ఇటీవల వీవీ లక్ష్మినారాయణ ఈ అంశంపై దూకుడుగా మాట్లాడుతున్నారు. ప్రజా సంఘాల సాయంతో ఆయన దీక్షలు కూడా నిర్వహిస్తారు. ప్రజలలో చైతన్యం రావాలి.. ఏపీకి ప్రత్యేక హోదా విషయం పోరాడాలి అని పిలుపునిచ్చారు జై భారత్ పార్టీ నేత, సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాణ.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పాస్ కాకుండా చూడాలని ఆయన అంటున్నారు. 2019 నుంచి ప్రతిసారీ రాష్ట్రానికి చెందిన ఉభయపార్టీలు.. ఎన్డీఏకు మద్దతు పలికాయని.. 14వ పైనాన్స్ కమిషన్ ఎక్కడా ప్రత్యేక హోదా ఇవ్వకూడదని చెప్పలేదని లక్ష్మినారాయణ అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలంటే ఇవ్వొచ్చని కమిషన్ చెప్పిందని ఆయనంటున్నారు.ఏపీ పీసీసీ చీఫ్ షర్మిల ప్రత్యేకహోదా అస్త్రంలో ప్రధానంగా ఎన్నికల బరిలోకి దిగాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు ఢిల్లీలో ధర్నా కుడా చేశారు. పార్లమెంట్ లో కేంద్రాన్ని నిలదీయాలని వివిధ పార్టీల నేతల్ని కూడా కలిశారు. కొంత మంది ఏఐసీసీ నేతలతో కలిసి ఏపీ భవన్ లో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకహోదా విషయంలో ప్రస్తుతం సీఎం జగన్ గతంలో చేసిన భారీ ప్రకటనల్ని మీడియా ముందుకు వినిపించారు. పార్టీలన్నీ ఏపీని మోసం చేశాయని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేకహోదాను ఇస్తామని రాహుల్ గాంధీ చెబుతున్నారు. గతంలోనూ ఆదే ప్రధాన హామీగా ఉంది. అయితే కాంగ్రెస్ పార్టీకి పెద్దగా బలం లేకపోవడంతో ఆ హామీకి విలువ లభించలేదు. కానీ ఇప్పుడు షర్మిల లాంటి నాయకత్వం రావడంతో.. హోదా అంశంపై చర్చ జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. షర్మిల కూడా ఇదే అంశాన్ని హైలెట్ చేయాలనుకుంటున్నారు. ప్రధాని మోదీకి కూడా లేఖ రాశారు. హోదా అంశంపబై చర్చ జరిగితే కాంగ్రెస్ పార్టీకి మరింత మేలు జరిగే అవకాశం ఉందిప్రత్యేకహోదాను ఎన్నికల అంశంగా చేయడానికి షర్మిల, లక్ష్మినారాయణ ప్రయత్నిస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. ప్రత్యేకహోదా వస్తే ప్రతి జిల్లా హైదరాబాద్ అవుతుందని జగన్ చెప్పారు. ఇన్‌కంట్యాక్స్ కూడా కట్టాల్సిన అవసరంలేదని జగన్ గొప్పగా చె?ప్పేవారు. ప్రతీ నెలా దీక్షలు చేసేవారు. విద్యా సంస్థల్లో సమావేశాలు పెట్టారు. విద్యార్తులతో ఆవేశపూరిత ప్రసంగాలు ఇప్పించేవారు. ఆయన శ్రమ ఫలించింది.. ఇరవై రెండు ఎంపీ సీట్లు గెల్చుకున్నారు. కానీ హోదా కోసం ఆయన ఈ ఐదేళ్లలో చిన్న ప్రయత్నం కూడా చేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. రాజ్యసభలో కేంద్రానికి వైసీపీ ఎంపీల మద్దతు కీలకం అయినప్పుడు కూడా ఎలాంటి షరతులు పెట్టలేదు. దీంతో జగన్ తీరుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇప్పుడు హోదా అంశాన్ని మొత్తంగా పక్కన పెట్టేశారు. గత రెండు ఎన్నికల్లోనూ ఇదే ఎన్నికల అంశం అయింది. హామీ?లు ఇచ్చిన రాజకీయ పార్టీలు లాభపడ్డాయి. కానీ హోదా మాత్రం రాలేదు. దీంతో ఈ అంశంపై ప్రజల్లో ఆసక్తి తగ్గిపోయినట్లయింది. ఇప్పుడు ఏపీ కాంగ్రెస్, జై భారత్ నేషనల్ పార్టీలు కలిసి హోదా అంశంపై ప్రజల్ని చైతన్యవంతం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయి.ప్రత్యేకహోదా అంశాన్ని రెండు ఎన్నికల్లో వాడేశారు కానీ ప్రత్యేకహోదా రాలేదు. చంద్రబాబు హయాంలో ప్రత్యేక ప్యాకేజీ అయినా వచ్చింది కానీ.. వైసీపీ హయాంలో అసలు ఊసే లేదు. కావాల్సినన్ని అప్పులు ఇస్తున్నారు కదా.. అదే హోదా అనుకున్నారన్న సెటైర్లు వినిపిస్తూ వస్తున్నాయి. అయితే ఇప్పుడు రాజకీయ పార్టీలు మళ్లీ ప్రత్యేకహోదా అంటే ప్రజలు ఎంత మేర నమ్ముతారన్న సందేహాలు సహజంగానే వస్తున్నాయి. ప్రజల్ని నమ్మించగలిగితే.. ఆ నినాదం ఎత్తుకున్న వారికి రాజకీయంగా మేలు జరుగుతుంది. షర్మిల ఈ విషయంలో కాస్త దూకుడుగా ఉన్నారు.

# రుణం తీర్చుకున్నట్లేనా...!?

న్యూఢిల్లీ,లాల్ కిషన్ అద్వానీ అంటేనే ఒక పొలిటికల్ వైబ్రేషన్. ఆయన బీజేపీకి అసలైన గ్రామర్. ఆయన వాజ్ పేయ్ గ్లామర్ ని జోడించి ఈ రోజు మోడీ చెబుతున్న డబుల్ ఇంజన్ ని బీజేపీకి ఏనాడో అందించారు. వాజ్ పేయి క్లాస్ లీడర్ అయితే అద్వానీ మాస్ లీడర్. వాజ్ పేయి ప్రసంగాలు మేధావులను చదువరులను ఆకట్టుకుంటే అద్వానీ ప్రసంగాలు సాదర జనాలకు చేరువ అవుతాయి. బీజేపీ అన్న పార్టీని సగటు జనాలకు పరిచయం చేసిన ఘనత అచ్చంగా అద్వానీదే అంటే అతిశయోక్తి లేదు. అద్వానీకి ఉక్కు మనిషి అని పేరు. నిజంగా ఆయన సంకల్పం అలాంటిదే. కేవలం రెండు సీట్లకే పరిమితం అయి 1984లో వాజ్ పేయి వంటి నాయకుడే ఓడిన దారుణమైన నేపథ్యం నుంచి పార్టీకి 1988 నాటికి డబుల్ డిజిట్ నంబర్ కి సీట్లను పెంచారు అంటే అది అద్వానీ మేధావితనంగానే చూడాలి. ఆయన 1986లో బీజేపీకి ప్రెసిడెంట్ అయిన తరువాతనే పార్టీ పరిస్థితిలో మార్పు కనిపించింది. కమలం నిండుగా వికసించింది. అద్వానీ రాజకీయ ఎత్తులు వ్యూహాలు చాణక్యం కూడా బిజెపి ఎదుగుదలలో ఎంతో ఉపయోగపడ్డాయని చెప్పాలి. అద్వానీకి ప్రతీ చోట ప్రతీ రాష్ట్రంలో నమ్మకం అయిన శిష్యులు ఎంతో మంది ఉన్నారు. అందుకే అద్వానీ శిష్యులమని ఎంతో మంది ఈ రోజుకీ చెప్పుకుంటారు. అలా బీజేపీకి తరువాత తరం నాయకత్వాన్ని అద్వానీ అందించారు. ఈ రోజున దేశాన్ని ఏలే నరేంద్ర మోడీ వంటి వారు అద్వానీ శిష్యులే. దేశానికి ఉప రాష్ట్రపతిగా పనిచేసి పదవీ విరమణ చేసిన వెంకయ్యనాయుడు అలాగే కేంద్ర మంత్రిగా విశేష ప్రతిభ చూపిన సుష్మా స్వరాజ్ వంటి వారు ఎందరో అద్వానీ శిష్య బృందంలో ఉన్నారు. వాజ్ పేయి కి అభిమానులు ఉంటే అద్వానీకి శిష్యులు ఉంటారు. అందుకే బీజేపీ పటిష్టంగా ఈ రోజుకీ ఉంది. బీజేపీకి అద్వానీ హిందూత్వ అనే ఆయుధాన్ని ఇచ్చారు. వాజ్ పేయ్ ఉదార ??వాదం తో బీజేపీ ఒక వైపు నెమ్మదిగా సాగుతూంటే అద్వానీ హిందూత్వ కార్డుతో దూకుడు పెంచి అధికారానికి చేరువ చేశారు. ఇక అద్వానీకి వాజ్ పేయ్ సహచరుడు, గురువు కూడా. అలా ఆయనే జీవిత పర్యంతం వాజ్ పేయ్ ని భక్తితో గౌరవించారు బీజేపీకి అధికారం దక్కినా వాజ్ పేయి వెనకనే నిలబడి తాను పదవికి దూరంగా ఉండిపోవడం అద్వానీలోని మరో కోణాన్ని తెలియచేస్తుంది. తాను వాజ్ పేయి తరువాతనే అని చెప్పి అలా తన భక్తిని చాటుకున్నారు. ఉప ప్రధాని దాకానే ఆయన పనిచేయలేకపోయారు నిజానికి 2004 ఎన్నికల్లో బీజేపీ గెలిచి ఉంటే అద్వానీయే ప్రధాని అయి ఉండేవారు. కానీ అలా జరగలేదు. దానికి ఆరు నెలల ముందు ఎన్నికలు పెట్టడం కూడా ఒక రాజకీయ వ్యూహాత్మక తప్పిదం అని భావించేవారు ఉన్నారు. ఏది ఏమైనా అద్వానీ బీజేపీకి ఎంతో చేశారు. కానీ ఆయన పొందినది మాత్రం చాలా తక్కువ అని చెప్పాలి. తన ప్రధాని వాజ్ పేయి కోసం అద్వానీ పదవి త్యాగం చేశారు.

# ప్రతిపక్షాలపై విమర్శలకే ప్రాధాన్యత



న్యూఢిల్లీ :రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సమాధానం ఇవ్వాల్సిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ.. రాజకీయ ప్రసంగమే చేశారు. ఈ ఐదేండ్లలో తానేం చేశానో చెప్పడం కంటే, ప్రతిపక్షాలపై విమర్శలకే అధిక ప్రాధాన్యతనిచ్చారు. ఊకదంపుడు విమర్శలతో ప్రసంగమంతా సాగింది. ఈడీ, సీబీఐలతో రాజకీయ కక్ష సాధింపులపై నోరు మెదపని ప్రధాని మోడీ, ప్రతిపక్షాలపై నోరు పారేసుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీలపైనా చౌకబారు విమర్శలతో రెచ్చిపోయారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నరేంద్ర మోడీ సోమవారం సమాధానమిచ్చారు. ప్రతిపక్షాలు ఎన్నికల్లో పోటీకి దూరంగా జరుగుతున్నాయనీ, పోటీ చేయాలనే సంకల్పమే లోపించిందని అన్నారు. చాలామంది లోక్‌సభకు బదులు రాజ్యసభకు వెళ్లాలని అనుకుంటున్నారని తాను విన్నాననీ, పరిస్థితిని అంచనా వేయడంతో వారు తమ మార్గాలను వెతుకుతున్నారని వ్యాఖ్యానించారు.దేశంలో నాలుగు వ్యవస్థలు పటిష్టంగా ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని ప్రధాని అన్నారు. తమ ప్రభుత్వంపై పదే పదే ఆరోపణలు చేయడమే ప్రతిపక్షాలు పనిగా పెట్టుకున్నాయని, ఎన్నికల్లో ఓటమి కోసమే ప్రతిపక్షాలు తీవ్రంగా కష్టపడుతున్నాయని అన్నారు. ప్రతిపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే కారణమని చెప్పారు. మైనారిటీలంటూ ఎంతకాలం విభజన రాజకీయాలు చేస్తారని ప్రశ్నించారు. తోటి ప్రతిపక్షాలను కాంగ్రెస్ ఎదగనీయలేదని, కాంగ్రెస్ తీరు దేశానికి, ప్రజాస్వామ్యానికి నష్టమని అన్నారు.

ప్రాంతీయ జనాభా ఆధారంగా మైనారిటీ నిర్వచనం మారవచ్చని నొక్కి చెప్పిన ఆయన.. మత్స్యకారులు, జంతువుల కాపరులు, రైతులు, మహిళలు మైనారిటీలు కారా? అని ప్రశ్నించారు. విభజించు పాలించుని పక్కనపెట్టేసి.. అందరినీ కలుపుకుపోయే పాలనపై దృష్టి పెట్టాలని ప్రతిపక్షాలను కోరారు. విభజనల గురించి ఎంతకాలం ఆలోచిస్తారు? సమాజాన్ని విడదీస్తూ ఇంకెంతకాలం ఉంటారు? అని ప్రశ్నించారు.ఎన్డీయే మూడోసారి అధికారంలోకి రాబోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయే తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అబ్ కీ బార్ మోడీ సర్కార్ అని ఖర్గే కూడా అంటున్నారని నవ్వుతూ చెప్పారు. బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయనీ, ఎన్డీయేకు 400కు పైనే సీట్లు వస్తాయన్నారు. ప్రతిపక్షాలు ఈసారి కూడా ప్రతిపక్షంలోనే ఉంటారని అన్నారు. ప్రతిపక్షంలో ఉండటం కాంగ్రెస్ నేతలకు అలవాటైందని విమర్శించారు.

# బలం నిరూపించుకున్న చంపయీ సోరెన్ ప్రభుత్వం

జార్ఖండ్,జార్ఖండ్‌లో చంపయీ సోరెన్ ప్రభుత్వం బలనిరూపించుకుంది. బలపరీక్షలో సీఎం చంపయీ సోరెన్ నేతృత్వంలోని సంకీర్ణ సర్కార్ విజయం సాధించింది. మొత్తం అసెంబ్లీలో 81 మంది ఎమ్మెల్యేలున్నారు. అందులో 47 మంది చంపయీ సోరెన్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. 29 మంది వ్యతిరేకంగా ఓటేశారు. ఈ విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత సీఎం చంపయీ సోరెన్, మాజీ సీఎం హేమంత్ సోరెన్ బీజేపీపై విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బీజేపీ యత్నించిందని సీఎం చంపయీ సోరెన్ అన్నారు. హేమంత్ సోరెన్‌పై తప్పుడు కేసు పెట్టారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. తాను హేమంత్ కు పార్ట్-2 అని చంపయీ తనను తాను వర్ణయించుకున్నారు.భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మాజీ సీఎం సీఎం హేమంత్ సోరెన్ ఈడీ కస్టడీలో ఉన్నారు. ఆయన బల నిరూపణ పరీక్షలో పాల్గొనేందుకు కోర్టు అనుమతించింది. ఈ క్రమంలోనే తమ కస్టడీలో ఉన్న హేమంత్ సోరెన్ ఈడీ అధికారులు అసెంబ్లీకి తీసుకొచ్చారు. బలపరీక్షలో మాజీ సీఎం ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే అసెంబ్లీ ప్రశంగం కూడా చేశారు. జనవరి 31 రాత్రి.. దేశంలో ఓ



సీఎం అరెస్టయ్యారని హేమంత్ మండిపడ్డారు. దాని వెనక రాజ్‌భవన్ జోక్యం ఉందని తాను నమ్ముతున్నానని తీవ్ర ఆరోపణలు చేశారు. తనపై ఉన్న ఆరోపణలను ఈడీ నిరూపిస్తే.. రాజకీయాల నుంచి తప్పుకుంటానని సవాల్ చేశారు. చంపయీ సోరెన్ పూర్తి మద్దతు ఉందని స్పష్టం చేశారు. కానీ సీఎం పదవికి రాజీనామా చేసిన తర్వాతే హేమంత్ ను అరెస్ట్ చేశారు.

# బలం నిరూపించుకున్న గులాబీ...

అదిలాబాద్,: మంచిర్యాల జిల్లాలో లక్షెట్టిపేట మున్సిపాలిటీని తమ చేతుల్లోంచి జారిపోకుండా ఎట్టకేలకు కాపాడుకోగలిగింది బీఆర్ఎస్. లక్షెట్టిపేట మున్సిపాలిటీలో 15 వార్డులుండగా.. 9 మంది కాంగ్రెస్ కౌన్సిలర్ల బలంతో చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పొడేటి శ్రీనివాస్ గౌడ్‌లపై అవిశ్వాసానికి గత నెల 12న నోటీసులు ఇవ్వగా.. ఫిబ్రవరి 3న బల నిరూపణకు అవకాశం ఇచ్చారు జిల్లా కలెక్టర్. ఆయన ఆదేశాలతో ప్రత్యేక అధికారి మంచిర్యాల ఆర్డీవో రాములు ఆధ్వర్యంలో బల నిరూపణ సమావేశం జరిగింది. ఉదయం 11 గంటలకు చైర్మన్‌పై అవిశ్వాస బలనిరూపణ, మధ్యాహ్నం 12.30 గంటలకు వైస్ చైర్మన్‌పై అవిశ్వాస బలనిరూపణకు అవకాశం ఉండగా.. కోరం సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో ప్రొసిడింగ్ అధికారి రాములు సమావేశాన్ని 3:30 గంటలకు మార్చారు. అయినప్పటికి కోరం సభ్యులు ఎవరు హాజరుకాకపోవడంతో చైర్మన్, వైస్ చైర్మన్‌లపై పెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్టుగా తేల్చారు. దీంతో ఎట్టకేలకు మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట ఒక్క మున్సిపాలిటీనైనా హస్తం గూటికి చేరకుండా కాపాడుకోగలిగింది బీఆర్ఎస్ పార్టీ.గత నెల మంచిర్యాల జిల్లాలో బెల్లంపల్లి మున్సిపాలిటీతో మొదలైన అవిశ్వాసల పర్వం.. నేటి లక్షెట్టిపేట మున్సిపాలిటీ అవిశ్వాసంతో తారస్థాయికి చేరింది. మంచిర్యాల జిల్లాలో ఆరు మున్సిపాలిటీలుండగా.. 2020 మున్సిపల్ ఎన్నికల్లో ఆరుకు ఆరు స్థానాలు కారు పార్టీ కైవసం చేసుకుంది. మొత్తం 150 వార్డులకు గానూ 100 మంది కౌన్సిలర్లను గెలిపించుకుని విజయఢంకా మోగించింది అప్పటి టీఆర్ఎస్. కానీ సడన్‌గా అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోవడంతో కారు పార్టీ కథ మంచిర్యాల జిల్లాలో అడ్డం తిరిగింది. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లపై ఏకంగా సొంత పార్టీ కౌన్సిలర్లే అవిశ్వాస నోటీసులివ్వడం చైర్మన్ల తీరును వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పి కౌన్సిలర్లు గంపగుత్తగా కాంగ్రెస్ గూటికి చేరిపోవడటంతో బీఆర్ఎస్ పార్టీ ఒక్కసారిగా అదమ పాతాళానికి పడినంత పనైంది.ఇప్పటికే మంచిర్యాల, బెల్లంపల్లి, నస్పూర్ మున్సిపాలిటీలలో అవిశ్వాసంలో కాంగ్రెస్ నెగ్గగా.. క్యాతన్‌పల్లిలో కేవలం ఒక్కరంటే ఒక్కరినే గెలిపించుకున్న కాంగ్రెస్.. మారిన రాజకీయ పరిణామాలతో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ గూటికి చేరిన చైర్మన్, వైస్ చైర్మన్లతో 10కి బలాన్ని




పెంచుకుంది. ఈ మున్సిపాలిటీలో ఫిబ్రవరి 6న బలనిరూపణ జరగనుండగా.. అంతకంటే ముందే శనివారం జరిగిన లక్షెట్టిపేట మున్సిపాలిటీలో అవిశ్వాసాన్ని వీగిపోయేలా పావులు కదిపి సత్తాచాటింది బీఆర్ఎస్.లక్షెట్టిపేట మున్సిపాలిటీలో మున్సిపల్ కౌన్సిలర్లు మొత్తం 15 వార్డులకు ఉండగా.. 5 కాంగ్రెస్, 9 బీఆర్ఎస్, ఒక స్వతంత్ర్య అభ్యర్థి అప్పటి ఎన్నికల్లో విజయం సాధించగా.. మారిన రాజకీయ పరిణామాలతో స్వతంత్ర్య అభ్యర్థితో పాటు బీఆర్ఎస్ నుంచి గెలిచిన ముగ్గురు కౌన్సిలర్లు బీఆర్ఎస్‌లో చేరడంతో కాంగ్రెస్ బలం తొమ్మిదికి చేరింది. అయితే అవిశ్వాసానికి 2/3 అంటే పది మంది కౌన్సిలర్ల బలం అవసరం కాగా.. ఓరుగంటి శ్రీకాంత్ అనే బీఆర్ఎస్ కౌన్సిలర్ సైతం సొంత పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం కోరుతూ సంతకం చేసి.. అంతలోనే యూ-టర్న్ తీసుకోవడంతో కాంగ్రెస్ ఇరకాటంలో పడింది. శనివారం జరిగిన అవిశ్వాస బలనిరూపణలో బలం లేకపోవడంతో కాంగ్రెస్ అవిశ్వాసానికి దూరంగా ఉండిపోయింది. దీంతో 20 రోజుల ముందే తమ కౌన్సిలర్లను క్యాంపునకు తరలించిన బీఆర్ఎస్.. ఎట్టకేలకు అవిశ్వాసం వీగిపోవడంతో ఊపిరి పీల్చుకుంది. అయితే కాంగ్రెస్ మాత్రం అంత ఈజీగా ఈ మున్సిపాలిటీని వదులుకునే ఛాన్సే లేదని.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ సత్తా చాటుతామంటోంది.

# క్రాస్ రోడ్ లో వామపక్షాలు



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో కమ్యునిస్టు పార్టీల ఎటువైపు వెళతాయన్న ఆసక్తికర చర్చ జరుగుతుంది. ఇప్పటి వరకూ అయితే వామపక్ష పార్టీలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఒంటరిగానే పోటీ చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నాలుగున్నరేళ్లుగా అధికార వైసీపీ పోరాడిన కామ్రేడ్లతో కలిసేందుకు కూడా ఎవరూ ఇష్టపడటం లేదు. చూస్తుంటే పొరుగు రాష్ట్రమైన తెలంగాణ మాదిరిగానే ఏపీలో కూడా జరుగుతుందనిపిస్తుంది. తెలంగాణలో సీపీఐ కాంగ్రెస్ తో పొత్తు కుదుర్చుకుని ఒక్కసీటును దక్కించుకుని అక్కడ విజయం సాధించింది. సీపీఎం అయితే తాము ఒంటరిగా బరిలోకి దిగుతామని చెప్పి పోటీ చేసి ఎక్కడా గెలవలేదు తెలంగాణలో సీన్ లాగే... తెలంగాణలో కొంత సీపీఐ బలంగా ఉంటే...ఆంధ్రప్రదేశ్ లో మాత్రం సీపీఎం కాస్త మెరుగ్గా ఉంది. ఇక్కడ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ గత నాలుగేళ్ల నుంచి చంద్రబాబుతో కలసి నడిచారు. అంటే టీడీపీతో జత కట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమస్యలపై ఉద్యమించడంలో తప్పు లేదు కానీ, టీడీపీ వాయిస్ లాగా సీపీఐని మార్చేశారన్న ఆరోపణలు తరచూ వినిపించాయి. అయితే ఇప్పుడు రామకృష్ణ వాయిస్ పెద్దగా వినిపించడం లేదు. చంద్రబాబు కూడా వారిని చేరదీసేందుకు ప్రయత్నించడం లేదనే అనిపిస్తుంది. టీడీపీతో జనసేన పొత్తు ఇప్పటికే ఏపీలో ఖరారయింది. అదే సమయంలో బీజేపీతో కూడా కలవాలని రెండు పార్టీలూ ప్రయత్నిస్తున్నాయి.అందుకే సీపీఐ, సీపీఎంలను దూరం పెట్టారు. తాము ఏమాత్రం వారిని దరిచేర్చుకున్నా జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో ఉన్న ఆరెండు పార్టీలను తీసుకున్నారని ఏపీలో తమపై నెగిటివ్ టాక్ నడిచే అవకాశముందని భావిస్తున్నారు. రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్ ను ఏపీ ప్రజలు ఇప్పటికీ సొంతం చేసుకోలేకపోతున్నారు. ఈ పరిస్థితుల్లో దానితో జాతీయ స్థాయిలో నడుస్తున్న కమ్యునిస్టులను కలుపుకుంటే తమకు ఇబ్బందులు ఎదురవుతాయని భావిస్తున్నారు. అలా కాకుండా కాంగ్రెస్, కమ్యునిస్టులు కలసి పోటీ చేస్తే వైసీపీ అనుకూల ఓటు చీల్చుకుంటే తమకు లాభమన్న ఆలోచన కూడా టీడీపీ అధినేత చేస్తున్నట్లు సమాచారం. ఎక్కడా కమ్యినిస్టుల ప్రస్తావన లేకుండా చంద్రబాబు జాగ్రత్త పడుతున్నారు. ఇప్పటికే జనసేనకు ఎక్కువ స్థానాలను కేటాయించాల్సి వస్తుండటంతో వారిని కలుపుకుంటే ఎన్ని స్థానాలు ఇవ్వాల్సి వస్తుందోనన్న భయమూ ఆయనలో ఉందంటున్నారు. సీపీఐ మాత్రం చంద్రబాబు పిలుపు కోసం వెయిట్ చేస్తుంది. ఆ కూటమితో బీజేపీ జత కట్టకపోతే తాము దూరాలని ప్రయత్నిస్తుంది. అయితే చంద్రబాబు మాత్రం ఒకవేళ సీపీఐ వచ్చినా ఎక్కువ స్థానాలు ఇచ్చే అవకాశం ఉండదు. సీపీఐకి పెద్దగా ఓటు బ్యాంకు లేదని భావించిన టీడీపీ అధినేత రామకృష్ణ తో కొంతగ్యాప్ ఏర్పడినట్లే కనపడుతుంది. సీపీఎం మాత్రం కలిస్తే కాంగ్రెస్ లేకుంటే ఒంటరిగానే పోటీ చేస్తామని చెబుతూ ఆ పార్టీ కొంత క్లారిటీ ఉంది. ఇప్పుడు క్లారిటీ మిస్ అయి క్రాస్ రోడ్డు లో ఉంది మాత్రం కామ్రేడ్ రామకృష్ణ మాత్రమే.


# బిజెపి మరోసారి గెలుపొందితే దేశానికి పెద్ద విపత్తే

న్యూఢిల్లీ,లోక్ ఎన్నిల్లో బిజెపి మరోసారి గెలుపొందితే దేశానికి పెద్ద విపత్తేనని, ఈ విపత్తు నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. లోక్ ఎన్నికలు అత్యంత కీలకమని, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు సాధ్యమైనంత త్వరగా సీట్ల సర్దుబాటు ప్రక్రియును పూర్తి చేసుకుని, బీజేపీని ఓడించేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. తమిళనాడులో డిఎంకెతో సిపిఐ సంప్రదింపులు మొదలు పెట్టిందని, దేశ వ్యాప్తంగా సిపిఐ 'సముచిత స్థానాల్లో పోటీ చేస్తుందని వెల్లడించారు. హైదరాబాద్ లోని మగ్ధూం భవన్ మూడు రోజుల పాటు జరిగిన సిపిఐ జాతీయ సమితి సమావేశాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, తీర్మానాలు తదితర అంశాలను సిపిఐ జాతీయ కార్యదర్శులు రామక్రుష్ట పండా, డాక్టర్ కె.నారాయణ, సయ్యద్ అజీజ్ లోక్ పక్ష నేత బినాయ్ విశ్వం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో కలిసి రాజా మీడియా సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, ఆ ప్రభుత్వ పాలసీలను విమర్శించడం ప్రతిపక్ష హక్కు అని, కానీ మోడీ, బీజేపీలకు ప్రతిపక్షమే ఉండకూడదని భావిస్తోందని ఇటువంటి నియంతృత్వ , ఫాసిస్టు బీజేపీని లోక్ సభ ఎన్నికల్లో గద్దె దించాలని పిలుపునిచ్చారు. రానున్న లోక్ ఎన్నికలకు తాము సన్నద్ధమవుతున్నామని, ఇందులో భాగంగా మణిపూర్ టూ మహారాష్ట్ర, తమిళనాడు టు బీహార్, స్థానిక రాష్ట్ర నాయకత్వానికి సీట్ల సర్దుబాటు ప్రక్రియను సాధ్యమైంత త్వరగా పూర్తి చేయాని సూచించినట్టు వివరించారు. ఇండియా కూమిటి కామన్ ఎన్నికల మ్యానిఫెస్టో ను రూపొందిస్తామని, అదే సమయంలో తమ పార్టీ తరపున మ్యానిఫెస్టోను రూపొందించేందుకు ప్రత్యేక మ్యానిఫెస్టో కమిటీన ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. నిరుద్యోగం, నిత్యావసర ధరలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీ తారామన్ ప్రవేశపెట్టి ఓట్ ఆన్ అకౌంట్ తీవ్ర అసంతృప్తికి గురిచేసిందన్నారు. అయ్యోధలో రామాలయ అంశాన్ని బీజేపీ దూకుడాగా ప్రచారం చేస్తోందన్నారు. బాబ్రీ మసీదు కూల్చివేతలో నేరస్తునిగా ఉన్న అద్వానీకి భారతరత్న ఇచ్చారన్నారు.కేంద్ర కార్మిక సంఘాలు, కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో ఈనెల 16న చేపట్టనున్న సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఇవ్వాలని, విశ్వవిద్యాలయాల్లో డి రిజర్వేషన్స్ ఇవ్వాలని, తీర్మానం చేసినట్టు రాజా వివరించారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలతో ఇండియా కూటమి నేతలు ఒక గుణపాఠం కావాలని డి. రాజా అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో సక్రమంగా సీట్ల సర్దుబాటు జరగలేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ అవగాహన కుదిరిందని గుర్తు చేశారు. కూటమిలో భాగంగా కాంగ్రెస్ ఇతర పార్టీ పట్ల పరస్పర విశ్వాసం ఉండాలని, అవగాహన ఉండాలని సూచించారు.ఇండియా కూటమిని మోసం చేసిన బీహార్ సీఎం నితీష్ కుమార్ ఆ రాష్ట్ర ప్రజలు తగిన గుణ పాఠంచెబుతారని డి. రాజా అన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష మొదటి సమావేశంలో బీజేపీకి హఠావో, దేశ్ బచావో అని నినాదం చేసిన నితీష్ కుమార్, ఇండియా




కూటమి నుండి తిరిగి ఎన్ కూటమిలోకి వెళ్లారని మండిపడ్డారు. దీనికి నితీష్ సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. ప్రతిపక్ష నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను కేంద్ర ప్రభుత్వం ఒక పావుగా ఉపయోగిస్తోందని విమర్శించారు. రాజ్ ఆర్ భవన్ పనిచేస్తున్నాయని, గవర్నర్ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారని రాజా దుయ్యబట్టారు. ఈ సందర్భంగా బినయ్ విశ్వం మాట్లాడుతూ.. పార్లమెంట్ వామపక్ష పార్టీ సభ్యుల సంఖ్య తక్కువ ఉన్నప్పటికీ లెఫ్ట్ పోరాట పటిమ బీజేపీకి తెలుసని, అందుకే గత పార్లమెంట్ సమావేశంలో సిపిఐ నుండి ఇద్దరు, సిపిఐ(ఎం) నుండి ఇద్దరు సభ్యులను సస్పెండ్ చేశారన్నారు. ప్రజలకు శత్రువుగా మారిన బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు ప్రజాస్వామ్య, లౌకిక, వామపక్ష' శక్తులు ముందుకు రావాలని కోరారు. డాక్టర్ కె. నారాయణ మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా అనేక నియోజకర్గాలు ఉన్నప్పటికీ రాహుల్ ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించే కేరళలోలో పోటీచేయడం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీని ఓడించేందుకు దేశ వ్యాప్తంగా ఇండియా కూటమి పనిచేస్తున్న నేపథ్యంలో కేరళలో రాహుల్ పోటీ చేయడం ఆరోగ్య వాతావరణం కాదని సూచించారు. ఒక ముద్దాయికి భారతరత్న ఇచ్చారని ఎల్.కె.అద్వానీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు సిపిఐ జాతీయ సమితి సమావేశాలు ఆదివారంతో ముగిశాయి. ఈనెల 2న హైదరాబాద్ మగ్ధూంభవన్ ప్రారంభమైన సమావేశాలు మూడు రోజుల పాటు కొనసాగాయి. ఈ సమావేశంలో తాజా రాజకీయ పరిణామాలు, జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు, లోక్ ఎన్నికలపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త్ కిసాన్ మోర్చా ఈనెల16న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదాను కల్పించాలని, చిన్న,మధ్య తరహా కౌలు రైతులను గ్రామ సభల ద్వారా జిల్లా గ్రామీణ, జీవనోపాధిగా గుర్తించాలని, డి.రిజర్వేషన్ మార్గదర్శకాలపై తీర్మానం చేశారు.రానున్న లోక్ ఎన్నికల నేపథ్యంలో సిపిఐ జాతీయ సమితి 'ఎన్నికల మ్యానిఫెస్టో'కమిటీని ఏర్పాటు చేసింది. సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్ కౌర్, డాక్టర్ బి.కె.కంగో, నాగేంద్రనాథ్ ఓజా, జాతీయ కార్యవర్గ సభ్యులు

# హస్తం గూటికి ప్రభాకర్ రెడ్డి..?



మెదక్, : గత కొద్ది రోజులుగా నిత్యం వార్తల్లో ఉంటున్నరు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.. ఆయన ఏం చేసినా, చేయకపోయినా ఇటీవలి కాలంలో నిత్యం వార్తల్లో ఉంటున్నాడు. మొన్నటికి మొన్న ఉమ్మడి మెదక్ జిల్లా నుండి ముగ్గురు ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినప్పటి నుండి ఈయన పైన పెద్ద చర్చే నడుస్తుంది. బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మాజీ మంత్రి హరీష్ రావుకు అత్యంతసన్నిహితంగా ఉండే కొత్త ప్రభాకర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని మరో ముగ్గురు ఎమ్మెల్యేలతో కలిసి కలవడం పెద్ద సెన్సేషనల్ అయ్యింది.ఇప్పుడు ఇప్పుడే ఆ విషయం మరిచిపోతున్న తరుణంలో, కొత్త ప్రభాకర్ రెడ్డి అసెంబ్లీలో ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాకపోవడంతో మళ్ళీ ఆయన పై ఇటు బీఆర్ఎస్ పార్టీతో పాటు బయట కూడా మళ్ళీ చర్చ మొదలైంది. సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కానీ అందులో ఒక్క కొత్త ప్రభాకర్ రెడ్డి మాత్రమే కేసీఆర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరు కాలేదు. తన నియోజకవర్గ పరిధిలో ఏమైనా ముఖ్యమైన కార్యక్రమాలు ఉండి ఈ కార్యక్రమానికి హాజరు కాలేదా అంటే.. అదేం లేదంటున్నారు పార్టీ నేతలు. ఫిబ్రవరి 1వ తేదీన మొత్తం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హైదరాబాద్ లోనే ఉన్నాడట. హైదరాబాద్ లో ఉండి కూడా కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ఎందుకు హాజరు కాలేదు అనేది ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. కొత్త ప్రభాకర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ మారుతాడని, కాంగ్రెస్ పార్టీలో చేరుతారని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారట..అందుకే ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశాడని, తనతో పాటు మరో ముగ్గురు ఎమ్మెల్యేలను తీసుకెళ్లాడని ప్రచారం చేస్తున్నారట. సీఎం రేవంత్ రెడ్డిని కలవడానికి కొత్త ప్రభాకర్ రెడ్డే అపాయింట్మెంట్ తీసుకున్నాడని, ఆ విషయం బీఆర్ఎస్ పార్టీ పెద్దలకు కూడా తెలియదు అని, కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యతిరేక వర్గం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జోరుగా ప్రచారం చేస్తున్నారట.త్వరలోనే కారు పార్టీ నుండి, హస్తం పార్టీలోకి మారుతాడనే ఒక ప్రచారం జోరుగా జరుగుతున్న సమయంలో, కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన కార్యక్రమానిక కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరు కాకపోవడం అనేది ఇప్పుడు అందరిని ఆలోచనలో పడేసిందట. కొత్త ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే కావలనేది చాలా రోజుల కల. అతను మెదక్ ఎంపీగా బీఆర్ఎస్ పార్టీ నుండి రెండు సార్లు గెలిచాడు. ఎంపీగా ఉన్నప్పటి నుండి ఎమ్మెల్యే కావలనేది ఆయన కల. అందుకే మొన్న జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే టికెట్‌ను కొత్త ప్రభాకర్ రెడ్డి ఇచ్చారు. మాజీ మంత్రి హరీష్ రావుకు అత్యంత నమ్మకస్థుడుగా పేరు ఉంది. ఎన్నికల ప్రచారంలో కూడా ప్రభాకర్ రెడ్డిపై కత్తి దాడి జరిగినప్పుడు ఆయనను ఆసుపత్రిలో చేర్పించి, ప్రచార బాధ్యతను మొత్తం చూసుకుంది కూడా హరీష్ రావునట.బీఆర్ఎస్ పార్టీలో కూడా కొత్త ప్రభాకర్ రెడ్డికి మంచి పేరే ఉందని, ప్రభాకర్ రెడ్డి పార్టీ మారుతాడనే జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బీఆర్ఎస్ పార్టీ కొట్టి పారేస్తుందట. హరీష్ రావుని కాదని కొత్త ప్రభాకర్ రెడ్డి అలాంటి నిర్ణయం తీసుకోరని బీఆర్ఎస్ పార్టీ వాళ్ళు గట్టి నమ్మకంతో ఉన్నారట. దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడం, పార్టీ అధికారం కోల్పోవడం ఎమ్మెల్యేకు సరైన ప్రోటోకాల్ ఇవ్వడం లేదని ముఖ్యమంత్రి కలిశాడని చెబుతున్నా.. ఇటీవలి కాలంలో కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యవహార శైలి మాత్రం కొంత ఎవరికి అంతు చిక్కడం లేదని, కేసీఆర్ ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ఎందుకు హాజరుకాలేదు..? పార్టీకి చెప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడంపై కేసీఆర్ ఏమైనా మందలించి ఉంటాడా..? లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన తర్వాత కేసీఆర్‌ను కలిసే ధైర్యం చేయలేక పోతున్నాడా? ఇలా అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి..!

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com